నేటి దినపత్రిక

# సూర్య

గురువారం
22 ఫిబ్రవరి
2024
పేజీలు 11

అమరావతి

గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్


అలసత్వం వహిస్తే..

## కఠిన చర్యలు



- పెండింగ్‌లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌లు
- మ్యాపింగ్, సవరణలు వెంటనే పూర్తి చేయండి
- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్ల లో అలసత్వం వహించే సచివాలయ ఉద్యోగులు, పర్యవేక్షించే నోడల్ అధికార్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం వేణు గోపాల్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధి కారి పెద్ది రోజాతో కలసి పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్, జగనన్న పాలవెల్లువ, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, హౌసింగ్ తదితర అంశాలపై మిగతా 2లో...



## రూ.కోటితో

### మంగినపూడి బీచ్ అభివృద్ధి

- పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు
- పెరగనున్న ఉపాధి అవకాశాలు
- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

వివరాలు 2లో

## రానున్న ఎన్నికల్లో..

83శాతం పైగా పోలింగ్ నమోదు లక్ష్యం

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83 శాతం పైగా పోలింగ్ నమోదు లక్ష్యంగా ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అమలు చేయబడుచున్న క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్య 2





ఎన్నికల షెడ్యూల్ విడుదల వరకు

## తొలగింపులు, మార్పులకు అవకాశం

2

మైలవరంలో దేవినేని ఉమాను

## భారీ మెజార్టీతో గెలిపించండి



- ఉదయం నిద్రలేచింది మొదలు ప్రజా సమస్యలపైనే పోరాటం
- మైలవరంలో టీడీపీ జెండా ఎగరాలి
- విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని

**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మైలవరం టీడీపీ అభ్యర్థి దేవినేని ఉమామహేశ్వరరావును భారీ మేజార్టీతో గెలిపించాలని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శ్రీనాథ్(చిన్ని) పిలుపునిచ్చారు. రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట, మద్దులపర్వ, ముచ్చినపల్లి, శ్రీరామపురం, కుదప గ్రామాలలో బుధవారం జరిగిన బాబు ష్యూరీటి భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమంలో ఉమాతో కలసి చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నేరావుపేట గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ లేనప్పటికి ఉదయం నిద్రలేచి మొదలు పడుకునేంత 2

(మొదటిపేజీ తరువాయి)

### అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, సచివాలయ ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ల పెండింగ్ అధికంగా ఉందని వార్డు అడ్మిన్లు, వార్డు రెవెన్యూ సెక్రటరీ ల ద్వారా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేసేలా సచివాలయ నోడల్ అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిరంతరం పర్యవేక్షిస్తూ సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికీ పెండింగ్ లో ఉన్న స్థలాల హద్దుల మ్యాపింగ్, సవరణలు వెంటనే పూర్తి చేసి రిజిస్ట్రేషన్లు జరిగేలా మున్సిపల్ ప్లానింగ్ అధికారులు, తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. జగనన్న పాలవెల్లువ మూడవ విడత అమలు చేస్తున్న మండలాల్లో నిర్దేశించిన స్థాయిలో పాడి రైతుల నుంచి పాల సేకరణ జరిగేలా ఎంపీడీవోలు, సచివాలయ ఉద్యోగులు, ప్రమోటర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ గురువారం నాటికి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ నిర్మాణాలు లే అవుట్ల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

### మైలవరంలో దేవినేని ఉమాను
### భారీ మేజార్టీతో గెలిపించండి

వరకు ప్రజా సమస్యలపై పోరాడుతుంటారని, అటువంటి వారిలో దేవినేని ఉమా ఒకరని, మైలవరంలో టీడీపీ జెండా ఎగరాలని, సీఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించేంత వరకు టీడీపీ శ్రేణులు శ్రమించాలన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడిగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ హాయంలో చింతలపూడి 90శాతం పూర్తి చేస్తే మిగిలిన 10శాతం పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. నదులను అనుసంధానం చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వం పనితీరుపై విసుగు చెందిన ప్రజలు నేడు స్వచ్ఛందంగా టీడీపీకి మద్దతు పలికేందుకు వస్తున్నారన్నారు. టీడీపీ హయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూసామన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి సకాలంలో సాగర్ జలాలు రప్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వంకే దక్కిందన్నారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు.

**ముచ్చనపల్లి, కూనపరాజుపర్వ గ్రామాలలో పలువురు టీడీపీలో చేరిక.**



ముచ్చనపల్లి, కూనప రాజుపర్వ గ్రామాలకు చెందిన పలువురు వై సీపీ సానుభూతిపరులు కుటుంబీకులు దేవినేని ఉమా, కేశినేని చిన్ని సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి కోమటి సుధాకర్, జిల్లా టీడీపీ నాయకులు కలకొండ సత్యనారాయణ(విజయబాబు), మండల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ఉయ్యూరు అంజిరెడ్డి, పైడిమర్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, జగన్మోహన్‌రావు, జాలిపర్తి గోపాలకృష్ణ, బొమ్మిన కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### రానున్న ఎన్నికల్లో 83శాతం పైగా పోలింగ్ నమోదు లక్ష్యం

కార్యక్రమాలను సమీక్షించేందుకు భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారుల బృందం సి.ఇ.ఓ. ముఖేష్ కుమార్ మీనాను మర్యాద పూర్వకంగా వారి చాంబరులో కలిసింది. ఈ సందర్భంగా సి.ఇ.ఓ. ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ 2019 లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా సగటున 79.77% పోలింగ్ నమోదు అవ్వగా, జాతీయ స్థాయిలో 69% పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. అయితే రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83% పైగా పోలింగ్ నమోదు అయ్యే లక్ష్యంతో స్వీప్ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో అమలు పర్చడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి, ఓటరునికి ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగించి, రానున్న ఎన్నికల్లో వారిని పెద్ద ఎత్తున బాగస్వామ్యులను చేసేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్వీప్ కార్యక్రమాలను ప్రణాళికా బద్దంగా అమలు చేయడం జరుగుచున్నదన్నారు. ఇందుకై ఇప్పటికే అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను, స్వీప్ నోడల్ అధికారులను అప్రమత్తం చేయడమే కాకుండా జిల్లాల వారీగా స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై తరచుగా సమీక్షలను నిర్వహించడం జరుగుచున్నదని భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారుల బృందానికి సి.ఇ.ఓ. ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారుల బృందం సభ్యులు సంతోష్ కుమార్ (కార్యదర్శి), రాహుల్ కుమార్, ఆర్.కె.సింగ్ తో పాటు అదనపు సీఈవో ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్ ఈ చర్చల్లో పాల్గొన్నారు.

# రూ.కోటితో మంగినపూడి బీచ్ అభివృద్ధి



- పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు
- పెరగనున్న ఉపాధి అవకాశాలు
- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రం మచిలీపట్నంనకు సమీపంలో గల మంగినపూడి బీచ్ ను ఉత్తమ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దేందుకు రూ.కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. మంగినపూడి బీచ్ అభివృద్ధిలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, స్థానిక నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)లతో కలిసి మంగినపూడి బీచ్ ఒడ్డున కొబ్బరి చెట్లను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుట్టు ప్రక్కల ప్రాంతాల పర్యాటకులను ఆకర్షించే విధంగా మంగినపూడి బీచ్ ను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌలిక వసతులు కల్పించి, బీచ్ ను అభివృద్ధి చేయడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తద్వారా ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఇందులోనే భాగంగా రూ.12 లక్షల వ్యయంతో చెన్నై నుంచి 3 వందల కొబ్బరి చెట్లను తెచ్చి ఇక్కడ నాటే ప్రక్రియ కొనసాగుతుందని, ఫలితంగా రానున్న కాలంలో బీచ్ సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా రూ.40 లక్షల వ్యయంతో టాయిలెట్ల నిర్మాణం, రూ.12 లక్షలతో నాలుగు చోట్ల హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు ఇప్పటికే సంబంధిత పనులకు ఆమోదం ఇచ్చినట్లు తెలిపారు. బీచ్ సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 24 గంటలూ భద్రత, నాలుగు చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీచ్ సందర్శనకు వచ్చే వాహనాలకు అనువుగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నామని, వాహనాల రకాలను బట్టి పార్కింగ్ రేట్ల ధరలను నిర్ణయించి వసూలు చేసి వచ్చిన నిధులను తిరిగి బీచ్ అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. స్థానిక శాసనసభ్యులు పేర్ని నాని బీచ్ అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఈ క్రమంలో టాయిలెట్ల నిర్మాణానికి రూ.20 లక్షలు ఇచ్చేందుకు ఆయన హామీ ఇచ్చారని అన్నారు. అదే విధంగా కొన్ని కంపెనీలు సైతం బీచ్ అభివృద్ధికి నిధులను వెచ్చించేందుకు ముందుకు వస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మీ, శీలం భారతీ నాగకుసుమ కుమారి, ముడా చైర్పర్సన్ బొర్రా దుర్గా నాగ భవాని, బందరు ఆర్డీవో ఎం వాణి, జిల్లా పర్యాటక మేనేజర్ రామ లక్ష్మణ్, ఉద్యాన శాఖ అధికారిణి జె.జ్యోతి, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు, బందరు తహసిల్దార్ పి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పరిశ్రమతో ఉజ్వల భవిష్యత్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మత్స్య పరిశ్రమతో ఉజ్వల భవిష్యత్ ఉందని ఇండియన్ ఎకనమిక్ అసోసియేషన్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ టి.ఎల్.ఎన్ స్వామి కీలక ఉపన్యాసం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్రం విభాగం ఆద్వర్యంలో మన టివి భవనంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్, అవనిగడ్డ అర్థశాస్త్రం విభాగం ఆద్వర్యంలో ప్రిన్సిపాల్ డా॥ డి ఉమారాణి అధ్యక్షతన ఒక్క రోజు జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు నాగార్జున యూనివర్సిటీ ప్రధాన విభాగ అధిపతి ప్రొఫెసర్ కె మధుబాబు, అర్థశాస్త్రం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ అసోసియేషన్ ట్రెజరర్ ఎం కోటేశ్వరరావు, కె పరమేశ్వరరావులు ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనగా ప్రిన్సిపాల్ ఉమారాణి అవనిగడ్డ పరిసర ప్రాంతంలో మత్స్య సంపదకు, సముద్ర తీరం కలిగి ఉందని ఈ నేపధ్యంలో జాతీయ సదస్సు ఫిషరీస్ పొటన్షియ్ ఒకేషన్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై నిర్వహించడం గర్వకారణం అన్నారు. మధుబాబు మాట్లాడుతూ మత్స్యరంగంపై ఆధారపడిన రైతులు, మత్స్యకారులు స్థితిగతులు వారి ఆదాయం పెంపుకు తీసుకోవలసిన చర్యలు సాంకేతికత ప్రభావం, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సవాల్‌లు, ప్రభుత్వం చేపట్టిన



చర్యలు, ఎగుమతులు వాటి ప్రభావం గురించి వివరించారు. జీవితం కోసం జీవితాన్నే పనంగా పెట్టే సాహసికులు మత్స్యకారులు అని వారి అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు సెమినార్ కన్వీనర్ వీర కుమారి ఈ సెమినార్‌కు జాతీయ సదస్సుకు ఆంధ్ర, తెలంగాణా, తమిళనాడుకు చెందిన పలు యునివర్సిటీ కళాశాలల ఆచార్యులు, పరిశోధన విద్యార్థులు 50 మంది పరిశోధన పత్రాలు సమర్పించారన్నారు. టెక్నికల్ చైర్మన్ కె పరమేశ్వరరావు పరిశోధన పత్రాల సారాంశాన్ని తెలియచేశారు. సాగరమిత్రుల కృషి గుర్తించదగినదని ఆమె అన్నారు.

# ఎన్నికల షెడ్యూల్ విడుదల వరకు తొలగింపులు, మార్పులకు అవకాశం



**ఎన్నికల నోటిఫికేషన్ జారీ వరకు చేర్పులు, బదిలీలకు అవకాశం**

**పకడ్బందీగా, అత్యంత జవాబుదారీతనంతో ఫారాల పరిష్కారం**

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ఫారాలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పరిష్కరిస్తున్నామని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల వరకు ఓటర్ల జాబితాలో తొలగింపులు (డిలీషన్స్), మార్పుల (కరెక్షన్స్)కు అవకాశముంటుందని ఆ తర్వాత వీటికి వీలుండదని తెలిపారు. ఫారాలను పకడ్బందీ విధానంతో పరిష్కరించడం జరుగుతోందని.. ఫారం–7లు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో), జిల్లా కలెక్టర్ అనుమతితో అదే విధంగా ఫారం–6లను కలెక్టర్ అనుమతితో మాత్రమే పరిష్కరించడం జరుగుతోందని.. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావులేదని కలెక్టర్ డిల్లీరావు స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు తమ ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తుది జాబితా విడుదలైన తర్వాత జరుగుతున్న ఫారం–6, ఫారం–7, ఫారం–8ల పరిష్కార విధానం, పోలింగ్ స్టేషన్లలో కనీస వసతుల కల్పన, వేసవి నేపథ్యంలో తీసుకోనున్న ప్రత్యేక చర్యలు, సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు, హోమ్ ఓటింగ్, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (వీఐఎస్) తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులకు అవకాశం ఉండదని.. అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ (నామినేషన్ల వరకు) వరకు మాత్రమే చేర్పులు (ఇన్‌క్లూజన్), బదిలీలు (షిఫ్టింగ్)కు అవకాశం ఉంటుందని వివరించారు. అంతవరకు అందిన ఫారాలను నిబంధనల మేరకు పరిష్కరించి.. ఆ జాబితాతో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ పటిష్ట పర్యవేక్షణలో ఫారాలను పరిష్కరించడం జరుగుతోందని.. ఇందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక బృందం కూడా పనిచేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు.

**ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటు హక్కు వినియోగించుకునేలా..**

ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వేసవి నేపథ్యంలో ఓటర్లతో పాటు ఎన్నికల సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లపై దృష్టిసారిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చే ప్రతి అంశాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాల్లో ప్రతి అంశాన్నీ క్షుణ్నంగా వివరిస్తూ, సందేహాలను నివృత్తి చేస్తుండటంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఎం.వినోద్ కుమార్ (బీఎస్పీ), డీవీ కృష్ణ (సీపీఐ–ఎం), పి.ఏసుదాసు (ఐఎన్సీ), వై.రామయ్య (టీడీపీ), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్ సీపీ), కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



విజయవాడ మేజర్ న్యూస్ : గవర్నర్ పేట లో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ తిప్పనపల్లి జమలపూర్ణమ్మ మాట్లాడుతూ మహిళలందరూ కూడా సమాజంలో మీ యొక్క పిల్లలకు మాతృభాష యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులను గ్రంథాలయాలు అలవాటు చేసి భాషను అభివృద్ధి చేసుకుంటూ పిల్లల్ని ఉన్న స్థానాల్లో నిలబెట్టాలని పేర్కొన్నారు. మహిళా మణులు అనేక విజయాలు సాధిస్తున్నారు అని అలాగే మనం. అందరం కూడా అయా రంగాల్లో విజయాలు సాధించాలని, పట్టుదలతో ఉండి సమాజ శ్రేయస్సు తో పాటు మీ యొక్క పిల్లలను కూడా ఉన్నత స్థితిలోకి తీసుకురావడానికి ప్రయత్నించి విజయం సాధించాలని తెలిపారు. మహిళా శక్తిని ఉపయోగించుకొని విద్యార్థులను పిల్లలను గ్రంథాలయాలు అలవాటు చేసి మాతృభాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం కూడా జరుపుకోవాలని ఈ యొక్క గ్రంథాలయంలో భాషకు సంబంధించి అనేక పుస్తకాలు కలవని వాటిని పిల్లలకు అలవాటు చేసి మాతృభాష యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలని కోరారు. గ్రంథాలయ అధికారిని కే రమాదేవి మాట్లాడుతూ ఈరోజు మాతృభాషా దినోత్సవ సందర్భంగా మహిళా మణులు తల్లిగా వారి యొక్క బాధ్యతను పిల్లలపై గ్రంథాలయాల యొక్క ప్రభావాన్ని చక్కగా వివరించి గ్రంథాలయంలో గల పుస్తకాలను చదువుకొని జీవితంలో పిల్లలు మంచి స్థానాల్లో నిలబడటానికి ఎంతో కృషి చేయాలని కోరారు. ఈ యొక్క జ్యోతి మహిళా మండలి అధ్యక్షురాలు ఝాన్సీ రాణి మాట్లాడుతూ మండలి మహిళలందరూ తప్పకుండా గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకొని మంచి మంచి పుస్తకాలను చదివి పిల్లలకు వివరించి వారి యొక్క బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. ఈ యొక్క మహిళా సంఘం లోని సభ్యులు సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా చేయొచ్చు సమాజంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను కూడా మన మహిళా సంఘం తరపున చేయొచ్చు సమాజంలో మంచి పేరు తెచ్చుకొని మంచి సంఘముగా నిలబడటానికి, సమాజంలో మహిళా శక్తిని అభివృద్ధి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ మండలి సభ్యులు వారి యొక్క అనుభవాలను కూడా వివరిస్తూ చక్కని గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని మా యొక్క పిల్లలను కూడా గ్రంథాలయాలకు అలవాటు చేసి వారి యొక్క ఉన్నత స్థానాలకు ప్రయోజనం చెందేలా తీర్చిదిద్దుతామని అందరూ ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఈ యొక్క అవకాశాన్ని ఇచ్చిన గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమలాపూర్ణమ్మకి, ఠాగూర్ గ్రంథాలయ అధికారిని రమాదేవికి మాతృభాషా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి మహిళా మండలి సభ్యులు, పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దల ఆశీస్సులే మనకు ఎల్లప్పుడూ రక్ష



గన్నవరం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : పెద్దల ఆశీస్సులే మనకు ఎల్లప్పుడూ రక్షణగా నిలుస్తుందని సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బుర్ల శివ నారాయణ అన్నారు. గన్నవరంనకు చెందిన బుర్ల వెంకటేశ్వరమ్మ రెండవ వర్ధంతి దినోత్సవం సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా గన్నవరం మండలం దావాజిగూడెంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో బుధవారం వారి కుమారుడు శివ నారాయణ, ఝాన్సీ దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ స్పందనలో ఈ కార్యక్రమం చెయ్యడం సంతోషంగా ఉందన్నారు. స్పందనలో దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యం ఏర్పాటు చెయ్యడం చాలా గొప్ప సేవని ఇలాంటి సంస్థలకు తోడ్పాటు అందించవలసిన సామాజిక బాధ్యత మనపై ఉందని శివనారాయణ పేర్కొ న్నారు. అనంతరం స్పందన బాలలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్పందన ప్రిన్సిపాల్ సంకాబత్తుల రజిత వెంకట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారాలను అందజేసిన ఎమ్మెల్యే




చందర్లపాడు, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: "మండల స్థాయిలో వాలంటీర్లకు వందనం" కార్యక్రమంలో భాగంగా ఉత్తమ వాలంటీర్లకు అవార్డులు – పురస్కారాలను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అందజేశారు. ప్రభుత్వ పాలనను, సంక్షేమ పథకాలను ప్రజల ఇళ్ళ ముంగిటకు తీసుకెళ్లిన సేవా సైనికులు వాలంటీర్లే అన్నారు.ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా.. వారికి వందనం చెబుతూ.. వరుసగా మూడో ఏడాది గ్రామ, వార్డు సచివాలుయాల పరిధిలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఇచ్చే కార్యక్రమానికి సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు ప్రభుత్వంపై నిందలు వేస్తే నిజాలు చెప్పగలిగిన సత్యసారథులు వాలంటీర్లే.. 25 రకాల పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లు అన్నారు. లంచాలు, వివక్షకు తావులేకుండా సేవా భావంతో సేవలందిస్తున్న వాలంటీర్ చెల్లెమ్మలకు, వాలంటీర్ తమ్ముళ్లకు జగనన్న ప్రభుత్వం సెల్యూట్ చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రెడ్డిని పరామర్శించిన జ్వాల ప్రసాద్



నందిగామ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: ఒంగోలు ఆసుపత్రిలో దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాల ప్రసాద్ పరామర్శించారు. ఈ సందర్భంగా జ్వాల ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి పార్టీ అధికారం చేపట్టిన నుంచి రాష్ట్రంలో టిడిపి నాయకులపై, సాధారణ ప్రజలపై దాడులు చేయడం సర్వ సాధారణమైందన్నారు. రాష్ట్రంలో గంజాయి, అక్రమ మద్యం బానిసై యువత ఏం చేస్తున్నారు వారికి అర్థం కావట్లేదు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అక్కసుతోనే ఈ దాడులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజాసంక్షేమం అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమైంది అన్నారు. గతంలో శ్రీనివాసరెడ్డి రైతు సమస్యలపై పోరాడారని ఆయన సేవలను కొనియాడారు.

## మాతృభాషను పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



జి.కొండూరు మేజర్ న్యూస్ : మాతృభాషను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గంగినేని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి రామకృష్ణ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు పి నాగరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారు మాతృభాషను పరిరక్షించుకోవాలని ప్రస్తుతం చాలావరకు భాషలు అంతరించిపోతున్నాయని వాటిని సంరక్షించుకోవడానికి మాతృభాషా దినోత్సవాలు జరుపుకోవాలని అన్నారు ప్రతి ఒక్కరు కన్నతల్లి వున్నఊరు మాతృభాషను మరవకూడదన్నారు.తెలుగు ఉపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ ఉగ్గుపాలతో నేర్పిన మాతృభాషను కాపాడుకోవాలని మాతృభాషలో ప్రావీణ్యం సంపాదిస్తే ఏ భాషలో అయినా రాణించగలరని కనుక ప్రతి ఒక్కరు మాతృభాషను సంరక్షించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ఇందిర కమలకుమారి సునీత రేఖ లత భాష అమీర్ వెంకటేశ్వరరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శాంసంగ్ గెలాక్సీతో మొబైల్ ఏఐ యుగానికి స్వాగతం



విజయవాడ మేజర్ న్యూస్ : ఏఐ అనేది ఈ శతాబ్దపు అత్యంత పరివర్తనాత్మక సాంకేతికత. కొంతమంది ఇంజనీర్లు అటువంటి సమూల మార్పులు చేయగల సంభావ్యత కలిగిన సాంకేతికతతో పాల్గొనడానికి అవకాశం పొందుతారు. ఇది శాంసంగ్, మొబైల్ పరిశ్రమకు మాత్రమే కాకుండా, మానవాళికి గొప్ప మార్పును తెస్తుంది. ఫోన్‌లలో ఏఐను అనుసంధానించబడినప్పుడు, దానిని సరళంగా చెప్పాలంటే, ఒక విప్లవం. మొబైల్ అనుభవాలకు ఇది సరికొత్త యుగం. శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఇందులో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. మొబైల్ పరికరాలు ఏఐకి ప్రాథమిక యాక్సెస్ పాయింట్‌గా మారతాయి. శాంసంగ్ గెలాక్సీ యొక్క విస్తృత, సమగ్రమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో, ఆవిష్కరణల వారసత్వం, బహిరంగ సహకారం యొక్క తత్వశాస్త్రంతో.. దాని ప్రపంచ విస్తరణను వేగవంతం చేయడానికి గొప్ప స్థానంలో ఉంది. మొబైల్ ఏఐని సులభంగా పొందే అవకాశాన్ని శాంసంగ్ అందిస్తూ, మొబైల్ ఏఐ యుగానికి స్వాగతం పలుకుతోంది.

## జేఈఈ మెయిన్ సెషన్-1 ఫలితాల్లో 8 మంది ఫిట్జీ విద్యార్థులకు మొత్తం 100 ఎన్టీఏ స్కోర్

విజయవాడ మేజర్ న్యూస్ : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2024 సెషన్–1 ఫలితాల్లో భారతదేశం యొక్క ప్రీమియర్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫిట్జీ, విద్యార్థులు అద్భుతమైన ఫీట్‌ను సాధించారు. మొత్తం మీద 8 మంది విద్యార్థులు 100 ఎన్టీఏ స్కోర్‌ను సాధించారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు ఫిట్జీ యొక్క లాంగ్ టర్మ్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ నుండి, ముగ్గురు విద్యార్థులు ఫిట్జీ యొక్క నాన్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ నుండి జేఈఈ మెయిన్ 2024 సెషన్–1 ఫలితాల్లో అత్యుత్తమ స్కోర్ సాధించారు. మొత్తం ఏడుగురు ఫిట్జీ యొక్క దీర్ఘకాలిక క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్‌లు విద్యార్థులు తమ సంబంధిత రాష్ట్రాల్లో అగ్రస్థానంలో ఉన్నారు.

## సోనీ ఇండియా నుంచి ఎక్స్ఏవీ-ఏఎక్స్8500 కార్ ఏవీ రిసీవర్లు



విజయవాడ మేజర్ న్యూస్ : సోనీ ఇండియా తన కార్ ఏవీ రిసీవర్‌ల శ్రేణికి కొత్త జోడింపు ఎక్స్ఏవీ–ఏఎక్స్8500ను ప్రకటించింది. ఎక్స్ఏవీ–ఏఎక్స్8500 వినియోగదారులకు వ్యక్తిగత దృశ్య, ఆడియో అనుభవానికి సరిపోయేలా అనుకూలీకరించదగిన అనుభవాన్ని ఇస్తుంది. అదే సమయంలో పరిశ్రమలో అత్యున్నత నాణ్యతను అందిస్తుంది. ఈ కొత్త మోడల్ మెరుగైన దృశ్య, ఆడియో పనితీరు కోసం వివిధ అనుకూలీకరణ ఫీచర్‌లతో పాటు ప్రత్యేకమైన టిల్ట్, స్వివెల్ మెకానిజంతో కూడిన పెద్ద హెచ్డీ స్క్రీన్‌ను కలిగి ఉంది.

## చిత్ర లేఖన వ్యాసరచన పోటీలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఇంటాక్ భారత జాతీయ కళా సంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ మచిలీపట్టణం చాప్టర్ వారు స్థానిక జవ్వారు పేట లోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో చిత్ర లేఖన వ్యాస రచన పోటీలు మాన్యుమెంట్స్ అను అంశం పై నిర్వహించారు. ఈ పోటీలలో 180 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు. మెరుగైన ప్రదర్శన కనబరచిన వారికి ప్రశంస పత్రాలు సంస్థ కన్వీనర్ డా. ఉడత్తు శ్రీనివాసరావు అందచేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతులు అందచేశారు. విద్యార్థుల కు ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డా.ఉడత్తు శ్రీనివాస రావు, టీచర్ నాగ లక్ష్మి, యెందూరి వెంకట సుధ, నున్న సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

## టీడీపీలోకి వైసీపీ నుంచి పలువురు చేరిక



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : బుధవారం మచిలీపట్నం 8వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో వైసిపి పార్టీ నుంచి టిడిపి లో కి చేరిన మహమ్మద్ హుస్సేన్ ని మహమ్మద్ పాసి ని మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర సాదరంగా కండువా కప్పి ఆహ్వానించారు.

## నెడ్ కాప్ చైర్మన్‌గా వేల్పుల



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (నెడ్ కాప్) కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్ర సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగ వేల్పుల రవికుమార్ పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి దంపతులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తనకు ఇంతటి అవకాశాన్ని కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఉదయభానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బుద్ధవరంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



**గన్నవరం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం, బుద్ధవరం లో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయస్వామికి తమలపాకు పూజ, పుష్పార్చనలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులకు రూ.2లక్షల నగదు వితరణగా అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, కమిటీ సభ్యులు భారీ అన్న సమారాధన చేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చందర్లపాడు, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో రూ.33 లక్షల తో అభివృద్ధి పనులకు శంకు స్థాపన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నిర్వహిం చారు. గడపగడపకు – మన ప్రభుత్వం" నిధులతో గ్రామంలో సిసి రోడ్లు – సీసీ డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ... ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నాం అన్నారు.గత ప్రభుత్వంలో పథకాలు అందాలంటే ఎంతో వ్యయప్రయాసలు పడాల్సి వచ్చేదని.. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా ప్రజల ఇళ్ల వద్దకే అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి సమస్యల పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు.మా హయాంలో నాలుగున్నరేళ్లగా నందిగామ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం.. గత 5 ఏళ్ళ తెలుగుదేశం పాలనలో గ్రామాల్లో దోపిడీకి.. నేడు మా పాలనలో గ్రామాల్లో అభివృద్ధికి వ్యత్యాసం స్పష్టంగా కనబడుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్



**నందిగామ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ పరిధిలోని ప్రధాన రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రాన్ని మునిసిపల్ కమిషనర్ కె హేమమాలిని పరిశీలించారు. వార్డులలో పంపిణీ అవుతున్న మంచినీటి సరఫరా అయ్యే సమయాలను అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భముగా జనరేటర్ రూమ్ ను పరిశీలించి, వాటర్ ట్యాంక్ లో నీటిని తీసుకొని స్వయముగా క్లోరిన్ టెస్ట్ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వాటర్ సప్లై ఎలక్ట్రికల్ సిబ్బంది యొక్క పని వేళలలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పట్టణములో తాగునీటి సరఫరా విషయములో నిరంతరం వార్డులలో పర్యటించూచు ప్రత్యేక ప్రత్యేక దృష్టిసారించాలని ఇంజనీర్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 22 డివిజన్‌లో శరవేగంగా ఎలక్ట్రికల్ పనులు






### కార్పొరేటర్ కొండారెడ్డికి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** 22వ డివిజన్లో ఎలక్ట్రికల్ కు సంబంధించిన పనులు చాలా శరవేగంగా జరుగుతున్నందుకు డివిజన్ ప్రజలందరూ చాలా హర్షిస్తున్నారు. అలాగే ఏఈ వచ్చిన తర్వాత తమ డివిజన్ లో 36 పెద్ద పోల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కింద పాడైపోయి తినేసిన పోల్స్, చాలా హైట్ తక్కువ ఉన్న పోల్స్ మార్చటం జరిగింది. అలాగే ఎటువంటి లో ఓల్టేజ్ లేకుండా డివిజన్ లో 9 కొత్త ట్రాన్స్ ఫార్మర్లు పెట్టడం జరిగింది. అలాగే ట్రాన్స్ ఫార్మర్లు దగ్గర ఏర్పాటైనా ఫ్యూజ్ బోర్డులు ఇది వరకు పిల్లలికి కానీ జంతువులకు కానీ అందుబాటులో ఉండడం వల్ల చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడేవి. అలాంటివి ఏమి లేకుండా ఎంసీబీ బాక్సు పెట్టడం జరిగింది. అలాగే ఎపుడో 30 సంవత్సరాల క్రితం వేసిన కండక్టర్లు కూడా వైర్లు కూడా తీసేసి కొత్త వైర్లు వేస్తున్నందుకు ఈ సందర్భంగా 22వ డివిజన్ ప్రజలందరూ సంతోషాన్ని, తమ కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. ఈ పనులన్ని 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి సహకారంతో లోకల్ ఏఈ వెంకటేశ్వరరావు, డీఈఈ శ్రీధర్, ఈఈ సుధాకర్ యొక్క పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతున్నందుకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ కి డివిజన్ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# దైవ సేవకులతో ఆత్మీయ సమావేశం







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన నాయకులు క్రిస్టియన్ వెంకట కృష్ణ ఆద్వర్యంలో దైవసేవకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని వేకనూరులో గల మాదివాడ వెంకట కృష్ణ గృహంలో నిర్వహించిన పాస్టర్ల సెమినార్ల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గన్నవరానికి చెందిన ప్రముఖ వర్తమానికులు ఆచార్య శ్యామియేలు మోటుపల్లి విచ్చేసి దేవుని వాఖ్యాన్ని అద్భుతంగా అందించారు. ప్రతి సంవత్సరం అక్షయ డెవల పర్స్ అధినేత మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్నారని ఈ నిర్వహించడం వలనే దేవుని కృప ఆయనలో తోడై ఉన్నారన్నారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి పర్చూరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైవ సేవకులు విజయ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దైవ సేవకులు జనసేన పార్టీని ఆశీర్వదించాలని కోరారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జిల్లా కార్యవర్గ కమిటీ కార్యదర్శి కొండవీటి సునీత, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ షరీఫ్, మోపిదేవి, కోడూరు, చల్లపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు రత్నగోపాల్, మర్రి గంగయ్య, చోడగం విమల కృష్ణ, అవనిగడ్డ ఎం.పి.టి.సి సభ్యులు కటికల వసంత్ కుమార్, వేకనూరు, పిట్టలంక గ్రామ సర్పంచ్‌లు శ్రీలక్ష్మి, కనగాల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు లులాక్షనాయుడు, ఐటి కో ఆర్డినేటర్ నంద గోపాల్, పంచాయితీ వార్డు సభ్యులు మునిపల్లి శ్రీలక్ష్మి, కమ్మిలి సాయి భార్గవ పలువురు పట్టణ పార్టీ అధ్యక్షులు పాల్గొని 500 మంది దైవసేవకులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

## జన ఔషధి జనరిక్ మందుల షాపు ప్రారంభం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఫార్మా స్యూటికల్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి భారతీయ ఔషది కేంద్రం పేరుతో జనరిక్ మందుల షాపును చల్లపల్లి సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేశారు. చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల ప్రజలకోసం ఏర్పాటు చేసిన జన ఔషదిని బుధవారం అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 శాతం నుంచి 90శాతం వరకు సబ్సిడీ ధరలకు మెడిసిన్స్ లభించే ప్రభుత్వ జనరిక్ మందుల షాపు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ రైతు విభాగం జోనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు, సొసైటీ చైర్మన్ పాగోలు ఫణి, సీఈఓ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



## గుడివాడ మహిళా ఖో ఖో జట్టుకు రెండో స్థానం

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్ర రాష్ట్రస్థాయిలో ఖో ఖో మహిళా విభాగంలో ద్వితీయ స్థానం పొందిన జట్టును జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అభినందించారు. ఈనెల 9 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు విశాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో కృష్ణాజిల్లా గుడివాడ నెహ్రూచౌక్ –3 సచివాలయ పరిధిలోని మహిళ విభాగం ఖో ఖో జట్టు ద్వితీయ స్థానం సాధించి, రూ. 3లక్షల నగదు బహుమతితో పాటు కప్పు, మెడల్స్, సర్టిఫికెట్ పొందారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఝాన్సీ లక్ష్మి ఈ జట్టుతో బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను వారి చాంబర్లో కలిశారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు జట్టులో మహిళలను ప్రతి ఒక్కరిని అభినందించి, భవిష్యత్తులో కూడా ఇదే క్రీడా స్ఫూర్తి కొనసాగించి కృష్ణాజిల్లాకు మరిన్ని పతకాలు సాధించాలని కలెక్టర్ అభినందించారు. ఈ జట్టుకు తర్ఫీదు ఇచ్చిన కోచ్ లు మడక ప్రసాద్, కే. అనురాధ, ఎన్. సుధీర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్య... ఇంటర్మీడియట్ ఆర్ఐవో షేక్ జుబేర్




పొన్నూరు మేజర్ న్యూస్ : పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నదని ఇంటర్మీడియట్ రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ జీకే షేక్ జుబేర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టు నందు బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ విద్యార్థినిల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానోపాధ్యాయుడు కె. రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జుబేర్ మాట్లాడుతూ వెల్లలూరు గ్రామంలో ఇప్పటికే ఇంటర్మీడియట్ నందు బాలికల కొరకు సిఇసి, బైపిసి గ్రూపులు ఉండగా వచ్చే ఏడాది నుండి ఎంపీసీ గ్రూపు అదనంగా చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వెల్లలూరు గ్రామస్తులు, కమిటీ సభ్యులు అధ్యాపక బృందం ఇంటర్మీడియట్ విద్యార్థినిల కొరకు వ్యయ ప్రయాసలకోర్చి అనేక సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థినిలు కళాశాలలో చేర్చేందుకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తమ వంతు కృషి చేస్తున్నారని ఆయన కొని ఆడారు. విద్యార్థినులు వీరందరి కృషిని మంచి ఫలితాలు సాధించడం ద్వారా కళాశాలకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు . విద్యార్థినిలు వారిలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడం ద్వారా వారు ఎంచుకున్న రంగాలలో ప్రావీణ్యం సాధించేందుకు ఇష్టపడి చదవాలని ఆయన కోరారు. కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు తమ పిల్లలను సైతం ప్రభుత్వ కళాశాలలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ కళాశాలలో మరింతమంది చేర్చే విధంగా ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినిలు మంచి ఫలితాలను సాధించడం ద్వారా ప్రభుత్వ కళాశాలల పట్ల ప్రజలకు ఉన్న అపోహలు పటాపంచలు అవుతాయని ఆయన విద్యార్థులను ఉద్దేశించి హితబోధ చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కళాశాలలకు మరింత బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జుబేర్ ను కళాశాల అధ్యాపక సిబ్బంది కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు ఆయనకు దృశ్యాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఇక్కుర్తి మల్లికార్జున రావు, పొన్నూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబటిరాఘవరావు, బండి బాబురావు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పాకనాటి రామకృష్ణ, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు మస్తాన్ రావు, అధ్యాపకులు ఎం ఎం ఖుద్దూస్, పి సృజన, పి అరుణ్ కుమార్, షేక్ షహనాజ్ బేగం, చంద్రశేఖర్, శాంత రాజు, వి .రమేష్, శివ పార్వతి, బి. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికలు మంచినీటి సరఫరా మెరుగుపరుస్తాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగర ప్రజలకు త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా రానున్న వేసవినీ దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛమైన త్రాగునీటిని సరిపడా సరఫరా చేయుటకు, నగరంలోని రిజర్వాయర్ల ట్యాంకులు, సంపుల క్లీనింగ్, మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. బుధవారం హెడ్ వాటర్ వర్క్స్, బి.ఆర్ స్టేడియం, నల్లచెరువు రిజర్వాయర్ల క్లీనింగ్ ను మేయర్ నేరుగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా గుంటూరు నగరంలో స్వచ్ఛమైన త్రాగునీటిని కొరత లేకుండా సరఫరా చేయుటకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి పైప్ లైన్లకు ఏర్పడిన లీకులను గుర్తించి తక్షణం వాటికి మరమ్మతులు నిర్వహించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేయుటలో భాగంగా మరియు త్రాగు నీటిపై ప్రజలలో



నెలకొన్న కొన్ని అపోహలు తొలగించడం కోసం గుంటూరు నగరానికి ప్రధానంగా త్రాగునీరు సరఫరా చేయు తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ లోని 42 యం.యల్.డి ప్లాంట్, నగరంలోని శ్రీనివాసరావుపేట, నల్లచెరువు, బి.ఆర్ స్టేడియం, తారకరామ నగర్, ఐ.పి.డి కాలనీ, ఆటోనగర్, ఏటుకూరుల యందలి రిజర్వాయర్లను, సంపులను బుధవారం యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయించడం జరిగిందన్నారు. త్రాగునీటి సరఫరా పై ప్రజలనుండి ఎటువంటి ఫిర్యాదు రాకూడదని, ఫిర్యాదులు ఏమైనా అందినట్లయితే,వెంటనే స్పందించి సదరు సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్క రించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు త్రాగు నీటి సరఫరాలో అలసత్వం వహించవద్దని, ఎవరైనా అలసత్వం ఊహించినట్లయితే అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు త్రాగునీటి సరఫరా సరఫరా చేసే ముందే క్లోరిన్ సమపాళ్లలో ఉన్నదీ లేనిదే విరివిగా తనిఖీ చేసి,ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రిజిస్టర్ లయందు నమోదు చేయాలన్నారు. హెడ్ వాటర్ లో క్లీనింగ్ అనంతరం క్లోరిన్ తనిఖీ చేసినప్పటికీ,రిజర్వాయర్లలో కూడా తప్పనిసరిగా క్లోరిన్ తనిఖీ చేయాలన్నారు. రిజర్వా యర్ నుండి గృహాలకు త్రాగునీటి సరఫరా చేయు సమయంలో ఎమినిటీ సెక్రటరీలు టైలండ్ పాయింట్ వరకు వాటర్ శాంపిల్స్ సేకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఈ లు సుందర రామిరెడ్డి, జె.శ్రీనివాస్, కోటేశ్వరరావు, డి.ఈ. ఈ హనీఫ్, శ్రీధర్, ఏ.ఈ లు ఇతర ఇంజనీర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజరిక వ్యవస్థలి ప్రజాస్వామ్యాన్ని మింగేస్తుంది




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నేటి పాలకులు రాజరిక వ్యవస్థ ధోరణలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారని రిటైర్డ్ ఐ. ఎ. ఎస్ అధికారి డాక్టర్ పి.వి రమేష్ పేర్కొన్నారు. ఈనెల 21న గుంటూరులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రధాన వక్తగా డాక్టర్ పి వి .రమేష్ పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని అనేక అంశాలు అమలుకు నోచుకోలేదని పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుందో అర్థం కావడం లేదన్నారు. నేటి అధికార పార్టీ నేతలు దైవాంశ సంభూతులుగా భావిస్తూ రాజ్యాంగ ధర్మాన్ని పాటించడం లేదన్నారు. దేశంలో 50 శాతం అట్టడుగు ఉన్న ప్రజల చేతుల్లో కేవలం మూడు శాతం సంపద ఉంటే అగ్రభాగాన ఉన్న ఒక్క శాతం ప్రజల చేతుల్లో 50 శాతం సంపద కేంద్రీకృతమవటం వలన ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని అదే నేటి ప్రధాన సమస్య అన్నారు. 2047 నాటికి పట్టణ జనాభా ఆంధ్రప్రదేశ్ లో 50 శాతానికి చేరుకుంటుందని అదే సమయంలో పట్టణంలో మురికి వాడలు గణనీయంగా పేరుతోందన్నారు. అందరికీ విద్య, వైద్యం , పౌష్టిక ఆహారం అందించడానికి ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాఠశాలకు రంగులు వేస్తే, బిల్డింగులు నిర్మిస్తే మాత్రమే విద్యారంగం అభివృద్ధి కాదని ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల ను నియమించుకోవాలన్నారు. భారత దేశంలో ఆంధ్ర , కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో అత్యధిక ఎన్నికల వ్యయం అవుతుందని రాజకీయఅవినీతి గణనీయంగా పెరుగుతుందన్నారు. ఏడవ తరగతి విద్యార్థులు రెండవ తరగతి పాఠాలను చదవలేని స్థితిలో ఉన్నారన్నారు. విద్యావంతులైన నేటి యువతలో మూడవ వంతు నిరుద్యోగులుగా కొనసాగుతున్నారన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యం ప్రాథమిక హక్కుగా పేర్కొంటూ చట్టాన్ని రూపొందించాలని ,అందరికీ ఆరోగ్యాన్ని అందించే బాధ్యత ప్రభుత్వాలు స్వీకరించాలన్నారు. కర్ణాటకలో మాదిరిగా ప్రతి గ్రామంలో ఆధునిక గ్రంథాలయాలు ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని కులాలు , మతాలు, వర్గాలు , రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఒకే చోట చేరే సాంస్కృతిక కేంద్రాలుగా వికసించాలని కోరారు. ఈ సందర్భంగా జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ రాజకీయాలలో సేవా తత్పరత తగ్గి, ధనార్జన కేంద్రాలుగా మారాయన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్లో ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు పూర్తి చేయలేదని ,పెద్ద పరిశ్రమలు రాలేదని పెట్టుబడుల ను ఆకర్షించే దిశగా అడుగులు వేయలేదన్నారు.

# 29 నుంచి శ్రీ వారాహి సహిత శతచండీ కథలీయాగం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : శ్రీ సప్తమాతృక పరిహార శ్రీ వారాహి శక్తిపీఠం తిరుచునూరు, శ్రీ సప్త కన్యక శక్తిపీఠం, గుంటూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి మార్చి 2 వరకు విజయవాడ తాడిగడపలోని అనుమోలు గార్డెన్స్ నందు శ్రీ వారాహి సహిత శతచండీ కథలీయాగం నిర్వహిస్తున్నట్లు ఆదివారాహి శక్తిపీఠం పీఠాధిపతులు మహారుద్రస్వామి తెలిపారు. బుధవారం అరండల్‌పేటలో జరిగిన విలేకర్ల సమావేశంలో స్వామిజీ మాట్లాడుతూ 29 తెల్లవారుజాము నుంచే వివిధ పూజలు, 108 హెూమకుండాలతో శ్రీవారాహి సహిత శతచండీ కథలీయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకే ప్రాంగణంలో వారాహి చండీ కథలీ హెూమాలు నిర్వహించడం విశేషమన్నారు. సమావేశంలో జిల్లా కో–ఆర్డినేటర్ దుద్దుకూరి లక్ష్మీపార్వతి, నర్రా పద్మావతి నారాయణ, డాక్టర్ సంగమిత్ర భాను, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొని యాగ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# ముగిసిన పుష్కరబ్రహ్మ కలశాభిషేకం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక చౌడవరం శ్రీ గణపతి సచ్చిదానందస్వామీజి ఆశ్రమంలో బుధవారం దత్తపీఠ ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థ స్వామీజి ఆధ్వర్యంలో పుష్కరబ్రహ్మ కలశాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. శ్రీ విజయగణపతి స్వామి శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు, శ్రీ సిందూర కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వార్లకు విశేష అభిషేకాలు, అర్చనలు అలంకరణ జరిగాయి. వేదపండితుల ఆధ్వర్యంలో పుష్కరబ్రహ్మ హెూమాన్ని నిర్వహించి పూర్ణాహుతి చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.

# చలో సెక్రటేరియట్ ముట్టడి" కార్యక్రమానికి అనుమతులు లేవు : ఎస్పీ



గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: నెల 22 వ తేదీ అనగా గురువారం కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంఘాల వారు మెగా డీఎస్సి నోటిఫికేషన్ మరియు ఇతర సమస్యల పరిష్కారానికి తలపెట్టిన “చలో సెక్రటేరియట్ ముట్టడి” కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవని గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి బుధవారం తెలిపారు. తుళ్ళూరు సబ్ డివిజన్ పరిధిలో అసెంబ్లీ, హైకోర్ట్ మరియు ఇతర ముఖ్య ప్రభుత్వ సముదాయాలు ఉన్నందున 30 పోలీసు చట్టం మరియు సెక్షన్ 144 సెక్షన్ అమలులో ఉన్నదన్నారు. పోలీస్ వారి ఆదేశాలను ధిక్కరించి కార్యక్రమంలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆసరాగాచేసుకుని, అసాంఘిక శక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున... శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా అనుమతులు లేవని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు.

## వైసిపి నేతల దాడిని ఖండించిన.మన్నవ



గుంటూరు, మేజర్ న్యూస్ : రాప్తాడులో జరిగిన జగన్ సిద్ధం బహిరంగ సభలో ఏబీన్ రిపోర్టర్ పై వైసీపీ గుండాలు చేసిని దాడిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ బుధవారం ఖండించారు గుంటూరు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ఎస్పీ కార్యాలయం జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు ర్యాలీ నిర్వహించాయి ర్యాలీలో పలు రాజకీయ నాయకులుపాల్గొన్నారు., వారితో కలిసి ఎస్ పి కి వినతి పత్రం అందజేశారు.

## ఆకట్టుకున్న భువన విజయం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ మహిళా విభాగం, గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శించిన భువన విజయం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో కె.యస్.ఆర్.టి. మున్సిపల్ హైస్కూల్, కె.వి.పి. కాలని విద్యార్థులు శ్రీకృష్ణదేవరాయలుగా పి. ముజాహిద్ ఖాన్, అల్లసాని పెద్దనగా యన్. మధుకుమార్, నంది తిమ్మనగా యస్.కె.నాగుల్ షరీఫ్, ధూర్జటిగా యన్.కె. రియాన్‌భాషా, పింగళి సూరనగా టి. దేవకుమార్, అయ్యలరాజు రామభద్రుడుగా వై. కార్తికేయ, మాదయగారి మల్లనగా యం.చంద్రశేఖర్, భట్టుమూర్తిగా కె. నవీన్, తెనాలి రామకృష్ణుడుగా యం. ప్రభుచరణ్, మొల్లగా యస్.కె. ముబీనా, వందిమాగధులుగా పి. సతీష్‌కుమార్, సీహెచ్. సాయివెంకట్ పాల్గొని చక్కటి పద్యాలతో అలరించారు. కార్యక్రమంలో డాక్టర్ మాదవపెద్ది విజయలక్ష్మి, డాక్టర్ మైలవరపు లలితకుమారి, డాక్టర్ ఎన్.సిహెచ్. మైథిలీ, అంచె విజయలక్ష్మి లంకా విజయబాబు, గుళ్ళపల్లి సుబ్బారావు పాల్గొని విద్యార్థులను అభినందించి సత్కరించారు.

## వివిఐటిలో " వరుణ్ తేజ్ " సందడి



పెదకాకాని మేజర్ న్యూస్: మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ వివిఐటి కళాశాలలో సందడి చేశారు. ఆయన నూతనంగా నటించిన బిగ్గెస్ట్ ఏరియల్ వార్ డ్రామా " ఆపరేషన్ వాలంటైన్" చిత్రం మార్చి 1వ తారీఖున విడుదల కానున్న నేపథ్యంలో చిత్రప్రచారంలో ఆయన వివిఐటిను సందర్శించారు. హీరో వరుణ్ తేజ్ మాట్లడుతూ దేశభక్తి మనలో అంతర్లీనంగా ఉంటుందనీ, ఈ చిత్రం దేశభక్తి చిత్రం అని అన్నారు. ఇటువంటి చిత్రం ద్వారా మీముందుకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ చిత్రం ద్వారా జవాన్ల త్యాగాలు వారి ధైర్యసాహసాలను మీముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ చిత్రం చూసిన అనంతరం భారతీయులుగా పుట్టినందుకు గర్వంగా బయటికి వస్తారని అన్నారు. పేక్షకులకు నిరంతరం కొత్తదనం అందించే ప్రయత్నం చేస్తుంటు ఉంటాననీ, ప్రేక్షకుల డబ్బుతో కొనే టికెట్కు న్యాయం చేయాలని కష్టపడతానని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి నృత్యాలు, సెల్ఫీలతో సందడి చేశారు.

## ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే : నసీర్, నక్క ఆనంద్ బాబు, కన్నా లక్ష్మి నారాయణ



గుంటూరు జిల్లా నీటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరులో డయేరియా మరణాల బాధిత కుటుంబాలను గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ తో కలిసి టిడిపి నిజనిర్ధారణ కమిటీ సభ్యులు నక్క ఆనంద్ బాబు ,కన్నా లక్ష్మీనారాయణ, గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సందర్శించారు తిరుమల చారి కాలనీ చెందిన ఓబులు, రైలు పేటకు చెందిన షేక్ ఇక్బాల్, శ్రీనగర్ కి చెందిన,గాజుల సూర్యనారాయణ, మాలంపాటి శంకర్, మద్దెల పద్మ కుటుంబాలను పరామర్శించి తక్షణమే బాధితులని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో గత 15 రోజులుగా కలుషిత నీటి సరఫరాతో డేఏరియా బారిన పడి 5 మంది చనిపోయిన పరిస్థితులు ఉన్నాయని దాదాపు 300 మంది మంది అనారోగ్య పాలై ప్రభుత్వ ప్రైవేటు హాస్పటల్లో 300 వండలమంది చికిత్స కోసం చేరి 140 మంది కి పైగా డిశ్చార్జ్ అయ్యారని ఈరోజుకు 80 మంది తీవ్ర అనారోగ్యంతో ఉన్నారని ప్రభుత్వ యంత్రాంగం గానీ మున్సిపల్ యంత్రాంగం కానీ ఎక్కడ బాధ్యత వహించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టిన పరిస్థితులు లేవని గత పది రోజుల క్రితం తిరుమల చారి కాలనీలో ఓబులు అనే వ్యక్తి చనిపోతే వారి కుటుంబాన్ని భయభ్రాంతులు చేసే విధంగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది వారిని ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితులు ఉన్నాయని రైలు పేటకు చెందిన ఇక్బాల్ కుటుంబాన్నైతే వైసిపి నాయకులు కాపలాలు కాస్తూ వారిని నిజాలు వెల్లడించొద్దని దౌర్జన్యానికి దిగుతున్నారని ఇబ్బందికి ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారని వారి కుటుంబ రోడ్డును పర్యాయ పరిస్థితి ఉందని గత కొన్ని నెలలుగా నగరంలో ఉన్న నీటి ట్యాంకులను శుభ్రపరిచిన పరిస్థితులు లేవని ఇంత జరుగుతున్నా శాసన సభ్యుడు గాని మేయర్ గాని కమిషనర్ గాని పట్టించుకున్న పరిస్థితులు లేవని గత రెండు నెలలుగా కలుషిత నీటిపై నిరసన వ్యక్తం చేస్తూ అధికారులతో పాటు కలెక్టర్ కూడా కంప్లైంట్ చేసిన పరిస్థితులు ఉన్నాయని ఎప్పటికి కూడా వాటిపై సమీక్ష చేసి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని వారి తప్పులను తప్పిపుచ్చుకోవడానికి కొంతమందిని సస్పెండ్ చేసి ఈరోజు అసత్య ప్రచారాలతో డయేరియా మరణాలను తప్పు దోవ పట్టించే విధంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రభుత్వ నాయకులు నగర మున్సిపల్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందిన పరిస్థితులు ఉన్నాయని ప్రభుత్వం పట్టించుకోకపోతే తెలుగు దేశం పార్టీ తరఫున పోరాటాలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేసామని ప్రజలకు సురక్షిత నీరు కలిపించామని కల్పించామని బదితులకుతులకు న్యాయం జరిగే వరకూ ఎక్కడ వెనుకడుగు వేసే పరిస్థితి లేదని ఈరోజు ఈ మరణాలపై నిజనిర్ధానం చేయడానికి తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు గారు మాజీ మంత్రివర్యులు ఆనంద్ బాబు గారిని, కన్నా లక్ష్మీనారాయణ పలువురు నాయకులను పంపించి మరణాలపై కుటుంబాలను పరామర్శించి వారి నుండి నిజాలు తెలుసుకోవడానికి నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వాస్తవాలు తెలుసుకొని బాధితులకు అండగా నిలబడతామని వారి కుటుంబాలకు 10 వేలు ఆర్థిక సాయం అందిస్తూ మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వ ఇప్పటికైనా కళ్ళు తెరిచి బాధిత కుటుంబాలను ఆదుకోకపోతే తెలుగుదేశం పార్టీ తరఫున పూర్తిస్థాయిలో పోరాటాలకు నిరసనలకు సిద్ధమవుతామని ఈ ప్రభుత్వం వల్ల చేతకాకపోతే కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సాయం చేస్తామని తెలియజేస్తూ డయేరియా వల్ల మరణించిన మరణాలను అసత్య ప్రచారాలతో తప్పు దోవ పట్టించాలనే చూసే వైసీపీ నాయకులు దమ్ముంటే చర్చకు టైం డేట్ ఫిక్స్ చేయాలని క్షేత్రంలో తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ ను స్వీకరిస్తే తెల పాలని తెలియచేసారు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ గుంటూరు నగరంలో గత నెల కలుషిత మీరు సరఫరావడం తో ప్రజల అనారోగ్య పాలై 5 గురు మరణించిన గాని ప్రభుత్వ యం త్రాంగం స్పందించకపోవడం సిగ్గుచేట ని తప్పును కప్పిపుచ్చుకోవడానికి మంత్రి రజిని, స్థానిక శాసనసభ్యులు అసత్య ప్రచార చేయడం సిగ్గుచేటని బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా గుంటూరు నగరంలో కలుషిత నీటితో ఐదుగురు మరణించడం బాధాకరమని నగర మున్సిపల్ యంత్రాంగానికి ఇంకా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వందల మంది బాధితులు ఉన్నారని దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమానికి పిలుపునిస్తామని తెలుగుదేశం పార్టీ తరఫున బాధితులకు అండగా నిలబడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర నాయకులు చిట్టిబాబు గారు, మద్దిరాల నాని గారు, జాగర్లమూడి శ్రీనివాసరావు గారు, కార్పొరేటర్లుముప్పవరపు భారతి. పోతురాజు సమత, యల్లావుల అశోక్, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్,బ్రహ్మసాని శ్రీనివాసరావు, సురే శ్రీను, దయారత్నం, పూర్ణ సింగ్, బాబురావు, శ్రీను నాయక్, వేములకొండ, ఓంకార్ నాయుడు, గంట కిరణ్, జమీర్,కొండలు, ఫిరోజ్,మురళి,నరేంద్ర,రావి రవి,గురవయ్య, గుడిపల్లి వాణి, వజ్జా లక్ష్మి, రహమునిస, విజయలక్ష్మి, ఉస్మాన్, ఆనంద్, అన్వర్, హఫీజ్, మల్లంపూడి శ్రీనివాసరావు, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, రియాజ్, చిలక వెంకటేశ్వర్లు, బుజ్జి, రబ్బానీ, జబి ఖాన్, రాజా, సాయి తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండించిన జనసేన నేతలు

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఫోటో గ్రాఫర్ శ్రీక్రిష్ణ పై వైసిపి మూకల దాడిని గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు బుధవారం నాడు ఒక ప్రకటనలో ఖండించినారు. సమాజంలో వున్నటువంటి వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో పత్రికా విలేకర్ల పాత్ర అమోఘమైనదని వారిని కొనియాడినారు . జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా అట్రాసిటీ లాంటి చట్టం తేవాలని అలాగే మీడియా స్వేచ్ఛ కాపాడాలని అన్నారు . పాలకపక్షం కాని ప్రతిపక్షం కాని చేస్తున్న వాటిని ఆయా పార్టీల నాయకుల ద్వారా బాహ్య ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత పత్రికా ప్రతినిధులేనని వారు తెలియజేశారు. అలాంటి వారికి పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విలేకర్లకు ప్రత్యేక వసతులతో ప్రభుత్వం వారిని అదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మీడియా ప్రతినిధులు, పత్రికా కార్యాలయాలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వున్నదని వెంకటరత్తయ్య, రేణుకా రాజులు ఈ సందర్భంగా కోరారు.

## వైసీపీ నిరంకుశ పాలనపై ప్రజాయుద్ధం మొదలైంది



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసీపీ నిరంకుశ పాలనపై ప్రజాయుద్ధం మొదలైందని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 7 వ డివిజన్ అధ్యక్షుడు షేక్ రజాక్ ఆధ్వర్యంలో బస్టాండ్ , మాయా బజార్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున ముస్లిం యువకులు నెరేళ్ల సురేష్ కు ఘనస్వాగతం పలికారు. నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ప్రజాకంతక పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాల్సిన బాధ్యత యువకులపై ఉందన్నారు. గత ఎన్నికల్లో ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ రెడ్డి నెరవేర్చలేదని దుయ్యబట్టారు. రంజాన్ తోఫా , షాదీ తోఫా వంటి వాటిని వైసీపీ అధికారంలోకి రాగానే ఆపేయటం ముస్లిం సమాజాన్ని మోసం చేయటమేనని మండిపడ్డారు. ముస్లిం యువత ఉపాధికోసం ఇస్లాం బ్యాంక్ పెడతానని చెప్పిన జగన్ రెడ్డి ఈ ఐదేళ్లలో ఆ ఊసే ఎత్తలేదని ధ్వజమెత్తారు. ముస్లిం పేద విద్యార్థులకు విదేశీ విద్యలోనూ తీరని అన్యాయం చేశారని విమర్శించారు. మరోవైపు వైసీపీ దుర్మార్గాలను , అరాచకాలను ప్రశ్నిస్తే చాలు ఎంతటివారిపైనైనా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ దాష్టీకాలను కలిసికట్టుగా ఎదురుకుందామని నెరేళ్ల సురేష్ ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వీర మహిళలు, జనసైనికులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సన్మాన సభలో సమన్వయకర్త సర్నాల



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలోజరిగిన వాలంటీర్లు సన్మాన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మైలవరం నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు అవినీతి అనే మాటకు తావు లేకుండా అర్హతకలిగిన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలకు మన ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను, దృఢ సంకల్పంతో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి పేద కుటుంబాలకు సేవ చేసుకునే బాధ్యతలను వాలంటీర్కు అందజేయడం జరిగింది. అంత కుముందు ఏ ప్రభుత్వం చేయలేనటువంటి ఒక మహోన్నతమైనవాలంటీర్ వ్యవస్థను స్థాపించి ప్రతి పేద మధ్యతరగతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తన ఇంటి గడపకు ముందుకు తీసుకు రావడానికి వారదులుగా వాలంటీర్లు నియమించడం జరిగింది. అలాగె కరోనాసమయంలోనే గాని వారి సేవలు గురించి చెప్పాలి అంటే సొంత కుటుంబ వ్యక్తి కూడా భయపడే పరిస్థితిని అధిగమించి వాలంటీర్లు మనకోసం వారి ప్రాణాలు సైతం పణంగా పెట్టి పనిచేసిన పరిస్థితులు గుర్తుపెట్టుకో వాలి... అలాగే పెన్షన్ విషయం కు వస్తే సూర్యుడు ఉదయించక ముందే పింఛన్ ఇంటికి తీసుకుని వచ్చి ఇస్తున్నారుసంక్షేమ పథకాలు అందించడంలో అయితేతన మన కుల మత పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వాలంటీర్లు ప్రభుత్వానికి వారదులుగా పని చేశారుప్రతి పేదవాడు మధ్యతరగతి వాడు సంతోషంగా ఉండటానికి, వాలంటీ వ్యవస్థ ముఖ్యకారణ మని ఇంతటి సేవను చేస్తున్న ప్రతి వాలంటీర్ కు శిరస్సు వంచి నమస్కరిస్తు న్నాను అని మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త సర్నాలతిరుపతిరావు తెలియజేశారు. అనంతరం వాలంటీర్లను సన్మానించి వాలంటీర్లకు వందనం పేరిట ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రోత్సాహాలు వారికి అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు వైసిపి కార్యకర్తలు అభిమానులు అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంప్‌లు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్, 17వ డివిజన్లలో నిర్వహించిన జగనన్న ఆరో గ్య సురక్ష రెండో విడత క్యాంపులను నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ సందర్శించారు. ఈ సంద ర్భంగా మేయర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించటానికి గల కారణం ప్రతి పేదవాడికి వైద్యం అందించడమే ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ క్యాంపు లను అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, కో ఆప్షన్ సభ్యురాలు మట్టా తులసమ్మ, 5వ డివిజన్ ఇంచార్జ్ వేముల వనబాబు, 17వ డివిజన్ ఇంచార్జ్ పల్లపోతు సుబ్రహ్మణ్యం, పార్టీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో తప్పనిసరిగా మాతృభాషను బోధించాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో భాగంగా మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్ ఆవరణలో తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య, వెలుగు ఫౌండేషన్ బాధ్యులు తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య సహాధ్యక్షులు ప్రముఖ హరికథా భాగవతార్ మడమల రాంబాబు, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి అప్పినేడి పోతురాజు, కార్యదర్శి అనుముకొండ వెంకటేశ్వరరావు, వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు బంగ్లాదేశ్ మాతృభాషా ఉద్యమాన్ని గుర్చి తెలియజేసి ఉద్యమం కోసం అసువులు బాసిన ఢాకా యూనివర్సిటీ విద్యార్థులకు నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ మాతృమూర్తి, మాతృదేశం, మాతృభాషల పట్ల మమకారం పెంచుకోవాలని పిలుపునిచ్చారు. మాతృభాష ఉన్నతికి కృషి చేయాలని సూచించారు. దేశభాషలందు తెలుగు లెస్స అన్య భాషలు నేర్పినా అమ్మ భాషలు మరవొద్దు పాఠశాలల్లో తప్పనిసరిగా మాతృభాషను బోధించాలి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి మాతృభాష మృత భాష కాకూడదు అని సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష అభిమానులు, వెలుగు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుల పై జరిగిన దాడిని ఖండించిన సంజీవరెడ్డి

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** బుధవారం కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి పాత్రికేయ సోదరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాప్తాడు కర్నూలు అమరావతి తదితర పట్టణాల్లో పాత్రికేయ సోదరుల మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. మీడియా మీద దాడి చేయటం ప్రజాస్వామ్యం పైన దాడి చేయటమేనన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి దాడులు జరిగితే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోరాడతామన్నారు. అనంతరం పార్టీలో మొహమ్మద్ ఆరిఫ్, వారి మిత్ర బృందం దాదాపు 60 మంది పురుషులు మహిళలు మైనారిటీలు పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి పార్టీ కండువాలు కప్పి వారందరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వింత సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మైనార్టీలు క్రైస్తవులు వెనుక బడిన తరగతుల వారు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు జి నాగబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ మతీన్ కె గణేష్ బాబు, సురేష్ రెడ్డి లింగాల సుధాకర్, కోకా ఫణి భూషణ్, చంద్రశేఖర్, నల్లబోలు కుమారి, రజియా సుల్తానా, పేరిశెట్టి నాగరాజు, హైదర్ అఖ్తర్, దాదాసాహెబ్, శాంతిరాజు, మహమ్మద్ ఆరిఫ్, గౌస్ మొహియుద్దీన్, చౌదరి చిలుకోటి ప్రసాద్ సామ్యూల్ దత్తుడు జె లీలా కృష్ణ కేదారేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## దివి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన ఎంపిక



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి మండలాలకు చెందిన దివి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఎ1 మార్ట్ బిల్డింగ్ సమావేశ హాల్‌లో నూతన కమిటీ అధ్యక్షులుగా వెంకట సాయి మెడికల్ ఏజన్సీ అధినేత బెజవాడ ధన సురేష్, సెక్రటరీగా ఎం.విజయ్ కుమార్, ట్రజరర్‌గా వి సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా చిట్ట వెంకట చంద్రశేఖర్, నంబూరి రజేష్, కోడూరు సాయి, అన్నం వెంకట సుబ్బారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 4 మండలాలకు చెందిన మెడికల్ షాప్ యజమానులు ఆద్వర్యంలో సమావేశం నిర్వహించగా ఏకగ్రీవంగా ఈ కమిటీని ఎన్నుకున్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గ్రామోత్సవం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లిలోని వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 46వ వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామోత్సవం ఘనంగా జరిగింది. కల్యాణోత్సవం పూర్తిచేసుకున్న ఉత్సవ విగ్రహ మూర్తులకు చల్లపల్లి పురవీధుల్లో గ్రామోత్సవం జరిపారు. చల్లపల్లి మండల విశ్వ బ్రాహ్మణ సంఘం సంఘ అధ్యక్షులు శామీరుపేట సాయి బాబు, ప్రధాన కార్యదర్శి నడకుదురు లీలా బ్రహ్మేంద్ర, కోశాధికారి కేశన కుర్తి శరత్ బాబు, డోలా శ్రీనివాసరావు, అయ్యంకి నాగ బ్రహ్మచారి, సామీరుపేట సుబ్బయ్య, నాగరాజు, అడ్డాడ వెంకటేశ్వరరావు తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## నిమ్మగడ్డ లాకుల వద్ద వలలో చిక్కిన కొండచిలువ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిమ్మగడ్డ లాకుల వద్ద కొండచిలువ వలలో చిక్కింది. పాత నడకుదురుకు చెందిన పీతా కోటేశ్వర రావు నిమ్మగడ్డ లాకులు ఎగువ ప్రాంతం కాలువలో చేపల కోసం మంగళవారం రాత్రి వల కట్టి వెళ్ళాడు. బుధవారం వచ్చి వల లాగుతుంటే ఒక్కడికే అలవి కాలేదు. దీంతో అతను మరికొంత మందిని పిలిచి వారి సహాయంతో వల ఒడ్డుకు లాగగా 11 అడుగుల పొడవు ఉన్న కొండచిలువ చిక్కుకుని ఉండటం చూసి తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వలలో చిక్కిన కొండ చిలువ అప్పటికే చనిపోయి ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల కాలంలో కొండచిలువలు కనిపించటం ఇది రెండవసారి. గతంలో పురిటిగడ్డలో కొండచిలువ కనిపించిన సంగతి తెలిసిందే.

## సీతారాముల వారికి భీష్మ ఏకాదశి పూజలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : రామాలయంలో భీష్మ ఏకాదశి పూజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మండలి పరిధిలోని వేకనూరు గ్రామంలో మాదివాడ వారి ఆలయంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం మహిళలు పెద్ద ఎత్తున రామాలయంలోని సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 108 పర్యాయాలు హనుమాన్ ఛాలీసా పారాయణం చేశారు. మహిళలు సామూహికంగా పారాయణం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మిడియం స్కూల్ ఆద్వర్యంలో సైన్స్ ఫెర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఎస్.వి.ఎల్ విద్యా సంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శించి సైన్స్ ప్రాజెక్టులను వీక్షించి విద్యార్థులను అభినందించారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మిడియం స్కూల్ విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన పలు వ్యవసాయ ఉత్పత్తులు, సాగు విధానం, ఆధునిక టెక్నాలజీ యంత్రాల పని విధానం అన్నీ రంగాల్లో వారికి ఉన్న పరిజ్ఞానాన్ని ప్రయోగాలను ప్రాజెక్టుల రూపంలో తయారు చేసి వాటి విధానాన్ని విద్యార్థులు వివరించారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మిడియం స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ మౌళి థామస్, ప్రిన్సిపాల్ సిస్టర్ ఏర్పాట్లను పర్యవేక్షించగా స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గోని విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు.

## ఫిరంగిపురం తహసిల్దారుగా ఎం. పద్మజ బాధ్యతలు స్వీకరణ



ఫిరంగిపురం మేజర్ న్యూస్ : ఫిరంగిపురం మండల నూతన తహసిల్దారుగా గా ఎం. పద్మజ బాధ్యతలు చేపట్టారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## టీడీపీ మెజారిటీ ఎంతన్నదే లెక్క



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో : డా. పెమ్మసానితో టీడీపీ-జనసేన యువత గుంటూరు పార్లమెంట్ లో టీడీపీ విజయం దాదాపు ఖరారైందని, పెమ్మసాని లాంటి యువ నాయకుల నేతృత్వంలో మెజారిటీ ఎంత అన్న లెక్కలే మిగిలున్నాయని టీడీపీ-జనసేన యువత తెలిపారు. టీడీపీ నాయకులైన డా. పెమ్మసాని చంద్రశేఖర్ ను ఆయన నివాసంలో తెలుగు, జనసేన యువత మంగళవారం కలిశారు. కాగా తుళ్ళూరు ప్రాంతంలోని స్థానిక సమస్యలు, ప్రభుత్వం వల్ల యువతకు ఎదురవుతోన్న ఇబ్బందులను పెమ్మసాని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్పందిస్తూ తాను ఓట్ల కోసం కాకుండా పుట్టిన ప్రాంతానికి, యువతకు ఏదైనా అభివృద్ధి చేసి చూపించాలనే తపన కొద్దీ వచ్చానని చెప్పారు. రానున్న ఎన్నికల నిమిత్తం తమ ప్రాంతానికి రావాలని యువత ఆహ్వానించగా, త్వరలోనే పర్యటిస్తానని, అలాగే పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు.

## సంక్షేమం అభివృద్ధికి చిరునామా జగన్మోహన్ రెడ్డి



పెదకాకాని మేజర్ న్యూస్ : సంక్షేమం అభివృద్ధి మరింత జరగాలంటే జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించాలని తిరిగి రెండోసారి ఆశీర్వదించాలని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి పిలుపునిచ్చారు మండల కేంద్రమైన పెదకాకానిలో మండల పరిధిలోని నంబూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తో కలిసి నిర్వహించారు పెదకాకానిలో 46 లక్షలతో నిర్మించిన మల్టీపర్పస్ సొసైటీ గౌడన్ ప్రారంభోత్సవం ఎంపీడీవో కార్యాలయం నందు వాలంటీర్లకు వందనం కార్యక్రమం నంబూరులోని విజయ భాస్కర్ నగర్ నందు 65 లక్షల ఎంపీ నిధులతో నిర్మించ తలపెట్టిన బ్రిడ్జికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరా మిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భవిష్యత్ తరాల కోసం పునాదులు వేస్తూ రాష్ట్రా న్ని అభివృద్ధి వైపు నడుపుతున్నారని ఏ కుటుంబంలోనైనా పేదరికం నిర్మూలిం చాలంటే ఆ కుటుంబంలో విద్యను అందించటమే ఏకైక మార్గమని నమ్మిన జగన్మోహన్ రెడ్డి విద్యావ్యవస్థ రూపురేఖలు మార్చి విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ఉన్నత విద్యావంతులకు తీర్చిదిద్దడానికి ప్రభుత్వం తరపున అందించాల్సిన అన్ని సహకా రాలు అందిస్తున్నారని పిల్లలకు మనం ఇచ్చే పెద్ద ఆస్తి చదువు మాత్రమేనని చదువుకుంటే భవిష్యత్ తరాలు బాగుపడతాయని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యం వ్యవసాయం వంటి రంగాలపై పూర్తి దృష్టితో నిధుల కేటాయింపులో వెనకడుగు వేయకూడదు ముందుకు వెళుతున్నారని ఈ ప్రణాళికల ఫలితాలు భవిష్యత్ తరాలు అందుకుంటాయని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి గొల్ల జ్యోతి గ్రామ సర్పంచ్ గోళ్ళ స్వరూప వైకాపా నాయకులు ఉయ్యూరు సతీష్ రెడ్డి నంబూరు సుభాని కోటిరెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఐదేళ్లు అన్నం పెట్టే నాయకుడు కావాలి - డా. పెమ్మసాని చంద్రశేఖర్





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'జగన్ లాగా ఎన్నికలపుడు బిర్యానీ పెట్టేవాళ్లు కాదు, ఐదేళ్లు కడుపు నిండా అన్నం పెట్టే నాయకుడు ఇపుడు కావాలి.' అని టీడీపీ నాయకులు డా. పెమ్మసాని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని దుగ్గిరాల, చిలువూరు, పెద వడ్లపూడి మండలాల్లోని టీడీపీ-జనసేన నాయకులు, మహిళా నాయకులు బుర్రిపాలెంలోని ఆయన నివాసంలో బుధవారం ఉదయం ఆయన్ను కలిశారు. స్థానికంగా పార్టీకి కష్టపడే వారిని గుర్తించాలని ఈ సందర్భంగా పెమ్మసానిని ఆ నాయకులు కోరారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో బూత్ ల వారీగా పలు వివరాలు తీసుకున్నామని, పెరిగిన అలాగే తగ్గిన మెజారిటీ అంచనాలను బట్టి ఎవరెవరు, ఏ స్థాయిలో పని చేశారన్న పూర్తి వివరాలు సేకరించామని పేర్కొన్నారు. పార్టీకి కమిటెడ్ గా పనిచేసే కార్యకర్తలను గుర్తించాలనే ఉద్దేశం తోనే ఇవన్నీ దగ్గరుండి చూసుకుంటున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడటమే తరువాయి భూమి ధరలతో పాటు నాయకుల ఆగమనం కూడా పెరుగుతుందని, ఎంత మంది ఉన్నా ఎవరు మంచి వ్యక్తి? కష్టపడేది ఎవరు? అనే పూర్తి స్థాయి రిపోర్టు తమ వద్ద సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఒక రైతు వారీ కుటుంబం నుంచి ఈ స్థాయికి వచ్చిన తనపై నమ్మకం ఉంచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. త్వరలోనే నియోజకవర్గాల వారీ పర్యటనలో భాగంగా అందరినీ మరోసారి కలుసుకుంటానని కార్యకర్తలను ఉద్దేశించి డా. పెమ్మసాని మాట్లాడారు. అనంతరం వట్టి చెరుకూరు టీడీపీ నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా పోటీ చేసిన తమపై వైసీపీ నాయకులు దాడులు చేశారని, పోలీసులు సైతం పట్టించుకోలేదని వాపోయారు. ఆ నాయకులను ఓదార్చిన పిదప కార్యకర్తలకు %ఎ% అండగా ఉంటానని డా. పెమ్మసాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్, జిల్లా సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంఛార్జి మాదల రమేష్ బాబు, మంగళగిరి మండల మహిళ అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, చిలువూరు పార్టీ ప్రెసిడెంట్ తోటకూర సీతారామయ్య, సర్పంచ్ మాణిక్యమ్మ, ఎంపీటీసీ జబియా తదితరులు పాల్గొన్నారు.

## ఏ తిండీ.. నమ్మలేమండి!

**నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలేసిన అధికారులు**

**సిబ్బంది కొరత తీవ్రం**

**రోడ్డు ప్రక్క బండ్లపై యదేచ్ఛగా కల్తీ పదార్థాలు విక్రయం**

**తుస్సుమంటున్న తనిఖీలు**

**తూతూ మంత్రంగా కేసులు నమోదు**

**ఇంట్రో......రోడ్డు పక్కన మిర్చీ బండి.. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం.. నక్షత్రాల హొటల్.. స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో ఏదో ఒక రూపంలోకల్తీజరుగుతోందని రాష్ట్ర ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడవుతోంది. వెన్న, నెయ్యి, పాల ఉత్పత్తుల్లో 26 శాతం నాసిరకంగా ఉన్నాయని వెల్లదవుతోంది. తాజాగా హొటల్ తిండిలో 22% హానికర పదార్థాలు ఉన్నాయని తేల్చారు. దీంతోపాటు పండ్లు, నూనెలు, పప్పుల్లోనూ ప్రమాణాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. ఈ విషయం ఆహార పరిరక్షణ నమూనాల్లో వెల్లడైనట్లు చెబుతున్నారు. పేరున్న రెస్టారెంట్లో బిర్యానీ తింటున్నారా? అది రుచికరంగా ఉండేందుకు కొన్ని రసాయనాలు కలిపి ఉండొచ్చు!ఐస్‌క్రీమ్‌ను చూడగానే తినకుండా ఉండలేకపోతున్నారా? ఐస్ క్రీమ్ లో వాడే పాల ఉత్పత్తుల్లో హానికారక పదార్థాలు దాగిఉండొచ్చు! రోడ్డు పక్కన బండిలో వేగుతున్న మిర్చీ బజ్జీలను చూడగానేనోరూరుతోందా? జాగ్రత్త.. ఆ నూనె నాణ్యత ప్రశ్నార్థకమే! ఇవి అనుమానాలు కాదు. ఇటీవలరాష్ట్ర ఆహారపరి రక్షణాధికారుల తనిఖీల్లో వెలుగుచూసిన వాస్తవాలు.**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రోడ్డు పక్కన మిర్చీ బండి.. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం.. నక్షత్రాల హొటల్.. స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతూనే ఏ ఏ పదార్థాలలో ఈ కల్తీ జరుగుతుందో ఇటీవల రాష్ట్ర ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైంది గుంటూరు జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హొటల్స్, టిఫిన్ బళ్ళు బజ్జి, ఇతర రకాల స్నాక్స్ విక్రయించే బళ్ళు, వారు వాడే నూనెలు, పదార్థాలు దాదాపు 60 నుంచి 70 శాతం కల్తీ ఉంటుందా అని చెబుతున్నారు. టీ పొడి, పాలు, పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు, నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు, నిల్వ, తీపి పదార్థాలు, హొటళ్లలో



తయారు చేసిన ఆహారాల వరకూ అన్నింటిలోనూ నాణ్యత ప్రమాణాలు తీసి కట్టుగా మారాయని తెలుస్తోంది. ఫుడ్ కంట్రోల్ విభాగం అధికారులు దాడులు చేసి పట్టుకున్నా వదిలేస్తున్న సంఘటనలు గుంటూరు జిల్లాలో అనేకం ఉన్నాయి. కల్తీ నిరోధక చట్టం కింద నమోదు చేసినా నిందితులు శిక్షణ పడకుండా తప్పించు కుంటున్నారు.ఆహార పరిరక్షణాధికారులు ఏప్రిల్-2021 నుంచి మార్చి-2022 వరకు గుంటూరు జిల్లా వ్యాప్తంగా వేర్వేరు నమూనాలను సేకరించి, పరీక్షలు నిర్వహించగా.. ఇందులో దాదాపు 10% పదార్థాలు హానికరం, నాసిరకం, నకిలీవని వెల్ల డైంది. వీటిలో దాదాపు 4 శాతం నమూనాలను హానికరమైనవిగా గుర్తించారు. నాణ్యత ప్రమా ణాలు పాటించని ఆహారాలను తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అప్పటి కప్పుడు కనిపించే జీర్ణకోశ సమస్యలే కాకుండా.. దీర్ఘకాలంలో క్యాన్సర్‌వంటిప్రమాదకరమైన వ్యా ధుల బారినపడే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సిబ్బంది కొరతే అసలు కారణం**

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం.. గ్రామీణ ప్రాంతంలో ప్రతి లక్ష మంది జనాభాకు ఒక ఆహార పరిరక్షణాధికారి, పట్టణ, నగర ప్రాంతాల్లో ప్రతి 50 వేల జనాభాకు ఒక అధికారి



ఉండాలి. అయితే రాష్ట్రంలో 'ఆహార పరిరక్షణాధికారుల (ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్) పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. దీంతో ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిన నమూనాల సేకరణ, ప్రయోగశాలల్లో పరీక్షలు, నిత్యం పర్యవేక్షణ తదితర ప్రక్రియలు తూతూమంత్రంగా కొనసాగుతున్నాయనే విమర్శలున్నాయి. ఇటీవల 2020-21 సంవత్సరానికి ఆహార పరిరక్షణ నాణ్యత ప్రమాణాల సంస్థ కొన్ని లెక్కలను (ఎఫ్ఎస్ఎస్ఏఐ) విడుదల చేయగా.. ఇందులో మానవ వనరులు, సమాచార సేకరణ కేటగిరీలో రాష్ట్రంలో అనేక జిల్లాలకు 20 మార్కులకు గాను ఏడ నుంచి ఎనిమిది మాత్రమే వచ్చినట్లు తెలిసింది. గుంటూరు జిల్లా ఈ విషయంలో బాగా వెనకబడిపోయింది. జిల్లాలో ఆహార పరిరక్షణాధికారి కూడా లేరు. ఆహార పరిరక్షణ సంస్థ లోకొత్తగా కొంతమందిని నియమించడానికి ప్రభుత్వం అనుమతించినా.. ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. ఎన్ని నమూనాలు తీశారు? ఎన్నింటిని ల్యాబ్‌లకు పంపించారు? అనే అంశాలనూ మార్కుల కేటాయింపులో పరిగణనలోకి తీసుకుంటారు. అయితే మానవ వనరుల కొరత కారణంగా ఆ వేగం మందగించింది. ఈ అంశంలో 30 మార్కులకు గాను చాలా తక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది..

**నిబంధనలు ఇలా**

రోడ్డు పక్కన మిర్చీ బజ్జీలు విక్రయించే బండ్లు మొదలుకొని ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, నిల్వ ఆహార ఉత్పత్తులు, రెస్టారెంట్ల వరకూ అన్ని స్థాయుల్లోనూ ఆహార పరిరక్షణ అధికారులు క్రమం తప్పకుండా ఆహార నమూనాలను సేకరించి, వాటిని పరీక్షల కోసం పంపించాలి.

# సోషలిజానికి దిక్సూచి రెడ్ బుక్



**గన్నవరం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** సోషలిజం కోసం కృషి చేస్తున్న నాయకులకు రెడ్ బుక్ పుస్తకం ఒక దిక్సూచి అని ఆర్థిక విశ్లేషకులు గన్నే వెంకట్రావు అన్నారు. బుధవారం రెడ్ బుక్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ... కార్మిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్న క్రమంలో చేయాల్సిన పనిపట్ల అవగాహన కల్పించేందుకు, ప్రతి ఒక్కరూ తమ పనిని మెరుగుపర్చుకునేందుకు ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఉద్యమ సహచరుల నుంచి, ఇతరుల నుంచి ఎదురవుతున్న ఆటంకాలను అధిగమించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు మొదలుకొని సోషలిస్టు సామాజం సాధించుకునే వరకూ కార్యకర్తలు అనుసరించాల్సిన పద్ధతులను తెలియజేసే పుస్తకమే ఇది అన్నారు. ఏం చేయాలి బివి లెనిన్ రాసిన ఈ పుస్తకాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా అతి సాధారణమైన భాషలో సంక్షిప్తీకరించినట్లు తెలిపారు. పెట్టుబడిదారీ సమాజంలో నిత్యం ప్రజలు పోరాటాలు చేస్తుంటారని, వారిలో వర్గచైతన్యం, రాజకీయ చైతన్యం నింపాల్సిన బాధ్యత సోషలిస్టులపై ఉందని చెప్పానే 1860ల నాటి నుంచి బ్రిటీష్, బెల్జియం, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, జర్మనీ, రష్యా తదితర కార్మిక ఉద్యమాల అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన విషయాలను తెలిపారు. మారుతున్న కాలానికనుగుణంగా ఉద్యమాలను అంచనా వేయడంతో పాటు అనుసరించాల్సిన వ్యూహాలను, నేర్చుకోవాల్సిన గుణపాఠాలు ఇందులో ఉన్నాయన్నారు. ప్రతిఫలం కార్మికుడికి రావాలనేది దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ మద్దుకూరి విజయకుమార్ మాట్లాడుతూ... విప్లవం అంటే ఒకనాడు అకస్మాత్తు గా జరిగే ఘటన కాదన్నారు. బ్రహ్మాండమైన తిరుగుబాట్లు వరుస గా అనేకం జరగాలన్నారు. ఒకదానికీ, మరొకదానికీ మధ్య ప్రశాంత పరిస్థి తులేర్పడటం సహజమని కనుకనే బ్రహ్మాండమైన తిరుగుబాట్లు సమయంలోనూ, ప్రశాం తమైన వాతావరణంలోనూ కూడా ఏ కార్యక్రమం అవసరమో, ఏది సాధ్యమో దానిని మనం నెరవేర్చగలగాలి అన్నారు. ఇదే నేడు మన పార్టీ నిర్మాణం యొక్క ప్రధాన కర్తవ్యం. ఇదే మన కార్యకలా పాలకు మూలం, అంటే అర్థం దేశమంతటా మనం వివిధ కేంద్రాలతో సన్నిహిత సంబంధం వుంచుకుంటూ రాజకీయాందోళన చేయాలన్నారు. అది ప్రజల జీవితాన్ని అన్నివిధాల ఉత్తేజపరిచేదిగా వుండాలన్నారు. అన్ని తరగతుల ప్రజలకు అది వ్యాపించేలా చూడాలని చెప్పారు. ప్రజా సమస్యలకు రాజకీయ పోరాటాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి జయమ్మ పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ధ్యేయం



**నందిగామ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట నియోజకవర్గం దళితుల ఆత్మీయ సమ్మేళనం సభ పోస్టర్స్ ను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి సుధీర్ బాబులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో దళితులకు 27 రకాల పథకాలు అమలు చేశారని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్ నిధులు సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి ఎస్సీలకు అన్యాయం చేశారని రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి ఎంతోమందిని ప్రభుత్వం హత్య చేసిందని ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ ని హత్య చేసి డబ్బులు కట్టతో దళితుల కొంటామని హేళనగా మాట్లాడటం ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని దళితులకు ఈ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని పూడ్చాలంటే మళ్ళీ తెలుగు దేశ ప్రభుత్వం అధికారంలోకి రావాలని జగ్గయ్యపేట నియోజకవ ర్గంలో తాతయ్య గెలవాలని కావున 25వ తారీకు ఏర్పాటు చేసినటువంటి దళితుల పిలుపు తాతయ్య గెలుపు అనే కార్యక్రమానికి నందిగామ మండలం ఏటిపట్టు గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లే శ్వరరావు(బుజ్జి) జిల్లా ఎస్సీ సెల్ నాయకులు వేల్పుల బిక్షాలు, అయిలపోగు వెంకటేశ్వరరావు, పల్లె పోగు ప్రభుదాస్, కొర్రపాటి ముక్కంటయ్య, ముక్కు రాజారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కాట్ర అప్పారావు, కోరం పల్లి నాగేశ్వరరావు, దర్శనాల నాగమల్లేశ్వరరావు,ఎస్టి నాయకులు ఇస్లావత్ గోపి నాయక్, పల్లి కంటి దాసు, సులోమాను, నాగేశ్వరరావు(మేస్త్రి), పారా మోజెస్, నల్లపు వెంకటేశ్వర్లు, రోశయ్య, అంగడాల రామకృష్ణ,శ్రీనివాసరావు, దున్న కిషోర్, తన్నీరు కోటేశ్వరరావు, తదితర ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే నాని నియోజక వర్గ సమస్యలు గాలి కొదిలి

# చంద్రబాబు, పవన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడు

**గుడివాడ, మేజర్ న్యూస్:** కొడాలి నాని నియోజక వర్గ సమస్యలు గాలికొదిలి చంద్రబాబు, పవన్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము విమర్శించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం కింద 17వ వార్డులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం పర్యటించారు. పాత సంత రోడ్డులోని సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పించి ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ఇంఛార్జి రాము ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు– టీడీపీ సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, వైసిపి పాలనకు చరమగీతం పాడుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ మౌలిక వసతులు కూడా కల్పించకుండా, సొల్లు కబుర్లతో కొడాలి నాని కాలం గడుపుతున్నాడన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడలో రాము, రాష్ట్రంలో చంద్రబాబు గెలుపును ఎవ్వరూ ఆపలేరని మైనార్టీ నేత షేక్ మీరా షరీఫ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కృష్ణా జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, లింగం ప్రసాద్, అందుగుల్ల యేసు పాదం, సిరిపురపు తులసి రాణి, లింగం చిట్టిబాబు, షేక్ జానీ, షేక్ సర్కార్, సయ్యద్ జబీన్, వేసపోగు ఇమ్మానుయేలు, గద్దం ప్రకాష్



దాస్, రఫీ, నిమ్మగడ్డ సత్యసాయి, నూర్, మిక్కిలినేని రమేష్ గోకవరపు సునీల్, గుడివాడ జోన్స్, మెరుగు మోజెష్, కొడాలి రామరాజు, సూరగాని సూరిబాబు, దారపు రెడ్డి మణీశ్వరరావు, దేవేంద్రుడు, యక్కలి మణిదీప్, సమ్మెట బ్రహ్మాజీ, మేక అనిల్, జనసేన పార్టీ నాయకులు పాలంకి సారథి, 17వ వార్డు టీడీపీ నాయకులు బత్తిన భద్రాచలం, మరీదు రోహిణి, సొంటి అయ్యప్ప, షేక్ జానీ షరీఫ్, షేక్ మీరా షరీఫ్, ముప్పడి ఉమా, సొంటి కోటయ్య, మరీదు వెంకటేశ్వరరావు, పాండు, షేక్ కరిముల్లా గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



### దళితుల పిలుపు.. తంగిరాల సౌమ్య గెలుపు

**నందిగామ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కేసర గ్రామంలో సోమవారం నాడు వైసిపి పాలనలో దళితులపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వివరిస్తూ తెదేపా ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగ సంజయ్ వర్మ, నియోజకవర్గ అధ్యక్షుడు మార్పుడి వర కుమార్, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయి ఎస్సీ సెల్ నేతలు ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని.జగన్మోహన్ రెడ్డి తన మోసపూరిత మాటలతో కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమే దళితులను పరిమితం చేశాడు.గద్దెనెక్కిన వెంటనే దాదాపుగా 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు.రేపు జరగనున్న ఎన్నికలలో దుర్మార్గపు పాలనను అంత మొందించేందుకు దళితులంతా ఏకమై ఈ జగన్ రెడ్డిని ఇంటికి పంపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### యువాన్‌ను ఆశీర్వదించిన ప్రముఖులు



**నందిగామ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త, కమ్మ సంఘం నాయకులు నర్సనేని, ప్రముఖులు జవ్వాజి చెన్నకేశవరావు మనవడు యువన్ అన్నప్రాసన వేడుక శుభమస్తు ఘనంగా ఈ వేడుకలో మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం, వసంత నాగేశ్వరరావు, శ్రీరామ్ తాతయ్య బ్రదర్స్, వాసిరెడ్డి పద్మ, రేబాల మోహన్ రావు తదితరులు పాల్గొని "చి"యువన్ కి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వేదిక, పరిసర ప్రాంతాలలో తెలుగు తనం ఉట్టిపడేలా సాంప్రదాయంగా ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నందిగామ జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల ప్రముఖులు, నర్సనేని మురళి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విశ్వబ్రాహ్మణ కాలనీలో స్వర్ణకారుల కార్యశాలను సందర్శించిన కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నంలో నిర్వహించిన బాబు సూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విశ్వబ్రాహ్మణ కాలనీలో స్వర్ణకారుల కార్యశాలను సందర్శించారు. స్థానికంగా స్వర్ణకారులు తెలిపిన సమస్యలపై స్పందిస్తూ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వర్ణకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. స్వర్ణకారులకు సువర్ణ అవకాశాలు కల్పిస్తాం, స్వర్ణకారులకు సాంకేతికతను జోడించి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటున అందిస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక తర్ఫీదు ఇప్పించి మార్కెట్లో పోటీకి దీటుగా అవకాశాలు కల్పిస్తాం. చేతివృత్తులను కులవృత్తులను తెలుగుదేశం పార్టీ మొదటి ప్రాధాన్యతగా అవకాశాలు కల్పిస్తాం, అభివృద్ధి పరుస్తామని కొల్లు రవీంద్ర అన్నారు.

# మార్చి 4న జరగనున్న మహిళాగళంను విజయవంతం చేయాలి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంటరీ కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ మహిళా అధ్యక్షరాలు తలశిల స్వర్ణలత అధ్యక్షతన జిల్లా మహిళా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా మహిళా సర్వసభ్య సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొని మార్చి 4వ తారీఖున మహిళాగళం గుడివాడలో మహిళలంతా నారా చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారని తెలుపుతూ చేపట్టిన మహిళ గళం సభను విజయం వంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ల నారాయణ రావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి మహిళలకు అండదండ గా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనని అందుకు నిదర్శనమే నందమూరి తారక రామారావు ఆస్తిలో మహిళలకు హక్కు చట్టబద్ధత చేయడం అని అన్నారు. అప్పటినుంచి ఇప్పటి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి కుటుంబం లో మహిళాలు ముఖ్యపాత్ర పోషించేలా వారిని తయారు చేశారని తెలియజేశారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక మూలాన మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. అదేవిదంగా తన సభలకు డ్వాక్రా సంఘాలను బెదిరించి తీసుకువెళు తున్నారని, అమ్మ ఒడిపథకం ద్వారా డబ్బులు ఇచ్చినట్టే ఇచ్చి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి లాక్కుంటున్నారు. మరి ముఖ్యంగా ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు.

అందుకని మహిళలకు అండగా ఉన్న తెలుగుదేశం పార్టీ కి మహిళలంతా మద్దతు ఇవ్వాలంటూ మార్చి 4వ తారీఖున గుడివాడలో మహిళా గళం సభను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి జిల్లా అధికార ప్రతినిధులు పాలపర్తి పద్మజ మైనేందిరా, జిల్లా మహిళా కార్యదర్శి లతీ ఫునేసా, కార్యనిర్వాహ కార్యదర్శి వాసంశెట్టి హేమావతి, అవనిగడ్డ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, మచిలీపట్నం అధ్యక్షురాలు లంకి శెట్టి నీరజ,పెనుమలూరు అధ్యక్షురాలు రత్నకుమారి, గుడివాడ మహిళా అధ్యక్షురాలు తూము పద్మజ డ్వాక్రా అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి సుంకర లక్ష్మి, గుత్తికొండ పద్మావతి, ఎజ్ఞ్‌షె పైడి పాముల స్వప్న,బద్రి సుశీల, చాట్ల పున్నమ్మ, ఆసిలేటి నిర్మల, కొల్లి రమ్య, శ్రీదేవి, సామినేని మల్లికా తదితర మహిళా ముఖ్య నాయకులు అంతా పాల్గొన్నారు.



## 8వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

**నందిగామ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** పట్టణంలో ఎనిమిదో వార్డులో నియోజకవర్గ తెలుగుదేశం తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు నారా చంద్ర బాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను కరపత్రం ద్వారా వివరించారు. బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మహాశక్తి, అన్నదాత, యువగళం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికీ మంచి నీరు, పూర్ టు రిచ పథకాలకు రాష్ట్ర ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తుంది ప్రతిఇంటికీ వెళ్లి మినీమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంచుతూ పథకాల గురించి తెలియ జేశారు. చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలు మేలు జరుగుతుం ది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ – జనసేన విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, పట్టణ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కత్తురోజుల శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు, షేక్ కాజా, అన్నవరపు వెంకటేశ్వర రావు, దారెల్లి బుజ్జి, రాటకొండ రమణ, అన్నం బుచ్చిబాబు, చావా సురేష్, పోపూరి కొండలరావు, అబ్బూరిరాము, పట్టణ ఉపాధ్యక్షుడు కుప్పాకుల శ్రీని వాసరావు, రంగిశెట్టి హుస్సేన్ రావు, ఎరగని కోటేశ్వరమ్మ, కామసాని ఉద య్ కుమార్, కాకాని బోయిన నాగేశ్వరరావు, వంశీకృష్ణ పాల్గొన్నారు.

## కర్నూల్లో ఓ పత్రిక కార్యాలయంపై, ఓ పత్రిక ఫోటోగ్రాఫర్ పై దాడి అమానుషం



**పెడన మేజర్ న్యూస్ :** ఓ పత్రిక దినపత్రిక కార్యాలయంపై, ఓ పత్రిక ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడి వైసీపీ మూకల దాడి చేయడం వీరి పిచ్చికి పరాకాష్ట అని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనాడు కార్యాలయం పై పాణ్యం ఎమ్మెల్యే కాటసాని అనుచరులు దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరింప చేయడమేనని, కార్యాలయంలోకి ప్రవేశించి తలుపులు ధ్వంసం చేసి వీరంగం సృష్టించి కంప్యూటర్లు వస్తు సామాగ్రిని ధ్వంసం చేయటం భయభ్రాంతులకు గురి చేయటం చాలా బాధాకరం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ కార్యాలయాలపై దాడి చేయటం చరిత్రలో ఎన్నడూ లేదని ఈ ఘనత వైసిపి నాయకులకి దక్కిందని అన్నారు. పాత్రికేయులపై పత్రికా కార్యాలయాలపై దాడులు చేయటం రాష్ట్రంలో గుండాయిజం ఏ వరకు పెరిగిపోయిందో ప్రజలే గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం మొన్న ఏబీఎన్ ఫోటో గ్రాఫర్ పై, నిన్న ఈనాడు కార్యాలయం పై దాడి చేయడం ఒక దుర్మార్గమైన చర్యా అని తెలిపారు... ఈ ముఖ్యమంత్రి కి పత్రిక విలేకరు లన్న పత్రిక కార్యాలయాలన్న బాగా చులకన భాగంగా ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి, ఈ వైసీపీ నాయకులు చూడటం చాలా బాధాకరం అని కాగిత అన్నారు.. ఈనాడు కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి అని కాగిత ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నందివాడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ



**నందివాడ మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఈ రోజు నందివాడ పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండలంలో శాంతి భద్రతలను ఎలాంటి ఆటంకం కలగకుండా కఠిన వైఖరి అవలంబించాలని సూచించినారు.ఈ కార్యక్రమంలో గుడివాడ డి.ఎస్.పి పి.శ్రీకాంత్ గుడివాడ రూరల్ సి.ఐ కే.ఏసుబాబు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 47, 8 డివిజన్ గుండుపాలెంలలో పలు అభివృద్ధి కార్యక్రమల పనులను మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి, వైస్సార్సీపీ కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా ఖో ఖో మహిళ జట్టుకు రెండో స్థానం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయిలో ఖో ఖో మహిళా విభాగంలో ద్వితీయ స్థానం పొందిన జట్టును జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అభినందించారు. ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు విశాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో కృష్ణాజిల్లా గుడివాడ నెహ్రూచౌక్ –3 సచివాలయ పరిధిలోని మహిళ విభాగం ఖో ఖో జట్టు ద్వితీయ స్థానం సాధించి, 3 లక్షల నగదు బహుమతితో పాటు కప్పు, మెడల్స్, సర్టిఫికెట్ పొందారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఝాన్సీ లక్ష్మి ఈ జట్టుతో బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను వారి చాంబర్లో కలిశారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు జట్టులో మహిళలను ప్రతి ఒక్కరిని అభినందించి, భవిష్యత్తులో కూడా ఇదే క్రీడా స్ఫూర్తి కొనసాగించి కృష్ణాజిల్లాకు మరిన్ని పతకాలు సాధించాలని కలెక్టర్ అభినందించారు. ఈ జట్టుకు తర్ఫీదు ఇచ్చిన కోచ్ లు మదక ప్రసాద్, కే. అనురాధ, ఎన్. సుధీర్ పాల్గొన్నారు.

## మండలంలో పలువురికి మండలి బుద్ధప్రసాద్ పరామర్శ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలో బుధవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పర్యటించి పలువురిని పరామర్శించారు. ఇటీవల టైఫాయిడ్ జ్వరంతో భాధపడుతున్న అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు టైఫాయిడ్ జ్వరంతో భాదపడుతుండగా వారి నివాసంలో పరామర్శించారు. రోడ్డు ప్రమాధాలకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న 8 వ వార్డుకు చెందిన పులవర్తి దేవదాసు, మోదుమూడి గ్రామానికి చెందిన వల్లభదాసు మారుతిరావును అనారోగ్యంతో భాదపడుతూ ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్న అవనిగడ్డ 5 వ వార్డుకు చెందిన ప్రముఖ న్యాయవాది గొల్తి గౌరీ శంకర్‌ను ఇటివల గుండె పోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశాంత్రి తీసుకుంటున్న రిటైర్ట్ ఉపాధ్యాయులు కె.వి మోహన్ బాబును వారి వారి ఇంటి వద్ద మండలి పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ ఎస్.సి సెల్ నాయకులు మాచవరపు ఆదినారాయణ, మేడికొండ విజయ్, బచ్చు రఘునాథ్, విశ్వనాధుని మురళితో పాటు పలువురు పాల్గొన్నారు.

## మాతృ భాష కన్నతల్లి వంటిది



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రాధమిక విద్య మాతృభాష లో నేర్పినప్పుడే భాషను పరిరక్షించుకోగలమని మా తృభాష కన్నతల్లి వంటిదని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం గాంధీక్షేత్రంలో దివిసీమ సాహిత సమితి అధ్యక్షులు గుడిసేవ విష్ణుప్రసాద్ అధ్యక్షతన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని తెలుగు తల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. యునక్కో వారు మన జాతీయ విద్యా విధానం, ప్రాధమిక విద్య, మాతృభాషలో చెప్పాలని సూచించిన రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం చోచనీయం అన్నారు. తత్ఫలితంగా తమ పేర్లు కూడా తెలుగులో రాయలేని పరిస్థితిలో మన చిన్నారులు ఉన్నారంటే భారత పరిరక్షణ ఏ విధంగా సాధ్యమవుతుందని మండలి ప్రశ్నించారు. భాష నశిస్తే జాతి నశిస్తుందన్న సత్యాన్ని తెలుగు వారు గుర్తించాలని మండలి కోరారు. జాతీయాభామానాన్ని, భాషాభిమానాన్ని పెంపొందించుకుంటేనే తెలుగుజాతి ప్రకాశిస్తుందన్నారు. తెలుగు భాష కన్నతల్లివంటిదని ప్రతి ఒక్కరు గుర్తించుకుని మసలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కూనపరెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి కల్యాణోత్సవంలో యార్లగడ్డ



**గన్నవరం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలంలోని పాత గన్నవరంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయాన్ని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు బుధవారం సాయంత్రం సందర్శించారు. అమ్మ వారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఆయన నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాం క్షించారు. కాగా తొలుత గ్రామస్థులు యార్లగడ్డ కి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో గన్నవరం పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు జస్థి శ్రీధర్, మాజీ సర్పంచ్ తులసీమోహన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కుల మతాలకతీతుడైన బాబ్జి అందరివాడు






## అడపా బాబ్జి విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే నాని

### బాబ్జి కుమార్తె శ్రావణితో కలిసి విగ్రహన్ని ఆవిషరించిన ఎమ్మెల్యే

గుడివాడ, మేజర్ న్యూస్: కుల మతాలకతీతుడైన అడపా బాబ్జి అందరివాడని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. గుడివాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ స్వర్గీయ అడపా వెంకటరమణ (బాబ్జి) విగ్రహావిష్కరణను ఎజికె స్కూల్ సెంటర్లో స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహం పక్కన బుధవారం నిర్వహించారు. బాబ్జి కుమార్తె శ్రావణితో కలిసి విగ్రహన్ని ఆవిష్కరించి ఎమ్మెల్యే మాట్లాడారు. డబ్బుకు, పదవులకు ఆశపడని బాబ్జి లేని లోటు తీరనిదన్నారు. బాబ్జి ఆశీస్సులు, దీవెనలు మాపై ఉండాలని, ఆయన చూపిన మార్గంలోనే పయనిస్తామని చెప్పారు. ముందుగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి ఎమ్మెల్యే కొడాలి నాని, అడపా శ్రావణి, బాబ్జి అభిమానులు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభిమానులద్దేశించి ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడారు. చిన్న వయసులోనే మనకు దూరమైన బాబ్జి, విగ్రహాన్ని ఆవిష్కరించుకోవాల్సి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తన శక్తికి మించి పేదలకు సేవలు అందించేవరని బాబ్జీ లేని లోటు తీరదన్నారు. 2019ఎన్నికల్లో తన గెలుపు కోసం మండుటెండల్లో 60 రోజులుగా నిరంతరం ప్రచారం చేసిన బాబ్జి తన ముక వర్చస్సును కూడా కోల్పోయారని ఎమ్మెల్యే నాని తెలిపారు. వైసీపీలో గెలిచి పార్టీ మారిన కొందరు ద్రోహులు, అప్పటి 420 చైర్మన్, బాబ్జీని వైస్ చైర్మన్ పదవి నుంచి దింపేందుకు కుట్రలు పన్నిన విషయాలను ఎమ్మెల్యే తెలియజేశారు. మృదుస్వభావి అయిన బాబ్జి తన పదవి పోయిన పర్వాలేదని తనతో అన్నారని, పదవి ముఖ్యం కాదు మనల్ని దింపాలనుకునే 420గాడి ఖండకావరాన్ని అణిచివేయాలని నాడు తాను బాబ్జికి ధైర్యం చెప్పానని నాటి రోజులను ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు. బాబ్జి మంచితనానికి 11మంది టీడీపీ కౌన్సిలర్లు సహకరించడంతో, తన వెనకాల సీఎం చంద్రబాబు ఉన్నాడన్న 420 చైర్మన్ కాళ్ల బేరానికి వచ్చాడని కొడాలి నాని అన్నారు. బాబ్జి లేని లోటు ఎప్పటికి తీర్చలేనిదని, ఆయన చూపిన మార్గంలో తామంతా పయనిస్తామని ఎమ్మెల్యే కొడాలి నాని స్పష్టం చేశారు. బాబ్జి అన్న భౌతికంగా మా మధ్య లేకపోయినా చిరస్థాయిగా అభిమానుల హృదయాల్లో నిలిచి ఉంటారని, బ్రతికి ఉన్న రోజుల్లో ఆయన చెప్పిన మాటలు పాటిస్తూ ఆయన చూపిన మార్గంలోనే తామంతా పయనిస్తామని బాబ్జి సేన వ్యవస్థాపకుడు అద్దేపల్లి పురుషోత్తం అన్నారు. బాబ్జి విగ్రహావిష్కరణ వేడుకల్లో మార్కెట్ యార్డు చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎంపీపీ పెయ్యల అదాం, యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, గులిపల్లి శ్రీను, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవి. నారాయణరెడ్డి, నాయకులు పాలేటి చంటి, అడపా పండు,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నిలాకంత్, పార్టీ నాయకులు వీరిశెట్టి నరసింహారావు, పంచకర్ల వెంకట్, వడ్లాని సుధాకర్, జోగా సూర్యప్రకాష్, అడబాల అప్పారావు, గిరి బాబాయ్, చుండూరి శేఖర్, కోంకితల ఆంజనేయ ప్రసాద్, కలపాల కిరణ్, దోమ రఘు, అద్దేపల్లి హరి ప్రసాద్, వెంపల అప్పారావు, యార్లగడ్డ మురళి, మళ్లీపూడి శ్రీనివాస చక్రవర్తి, గోవాడ చంటి, ఆర్కె, సింహాద్రి రాంబాబు, ధనాల ఫణి, మూడేడ్ల ఉమా, గుడివాడ బీసీ సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు, రావులకోల్లు నాగమల్లేశ్వరరావు, అలంకార్ శేఖర్, జ్యోతుల మణికంఠ, తోట నాగరాజు, నేరుసు శేషగిరి, షేక్ సయ్యద్, తోట రాజేష్, మాదాసు వెంకటలక్ష్మి, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, తాళ్లూరి ప్రశాంత్, పిల్లి బెన్ని, మొండ్రు వెంకటేశ్వరరావు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ నగుళ్ల సత్యనారాయణ, దుడ్డు చిన్నా,చిన నారాయణ రెడ్డి, కోలుసు నరేంద్ర, వెంపటి సైమన్, జ్యోతుల సత్యవేణి, బాబ్జి సేన సభ్యులు, పలువురు పట్టణ ప్రముఖులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించేలా భోదన ఉండాలి









**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా భోదన ఉండాలని డీఎస్ఈవో యూవీ సుబ్బారావు అన్నారు. నగరంలోని కృష్ణలంక ఏపీఎస్ఆర్ యంసీ హై స్కూల్ ను బుధవారం జిల్లా పాఠశాల విద్య అధికారి (డీఎస్ఈవో) యు.వి.సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు సన్నద్ధమవుతున్న అంశాన్ని పాట్యంశలతో పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనస్సు ఏకాగ్రతతో చదువుపై దృష్టిపెట్టినప్పుడే మంచి ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. 8, 9వ తరగతి విద్యార్థుల బైజూస్ కంటెంట్ ట్యాబ్‌ల వినియోగాన్ని డీఎస్ఈవో పరిశీలించారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం జగన్ పాలన





**గుడివాడ, మేజర్ న్యూస్:** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం జగన్ పాలన ఉందని ఎమ్మెల్యే కొడాలి నాని కితాబిచ్చారు. కల్వపూడి అగ్రహారంలో రూ.23.80 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని, ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాలతోనే రాష్ట్రంలో రోడ్ల సమస్య తలెత్తిందన్నారు. ఎన్నికల అనంతరం మొదటి ప్రాధాన్యతగా రాష్ట్రంలో రోడ్ల సమస్యను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలల్లో వసతుల మెరుగు, పోర్టుల అభివృద్ధి, హార్బర్ల నిర్మాణం, మెడికల్ కాలేజీల ఏర్పాటు ఇవేవీ ప్రతిపక్షాలకు కనిపించవని ఎమ్మెల్యే విమర్శలు గుప్పించాడు. 2020 - 21 వార్షిక సంవత్సర ఎనర్జీఎస్ నిధులతో చేయాల్సిన అభివృద్ధి పనులను, 2019లోనే గత టిడిపి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకుండా చేసిందని తెలిపారు. ముందస్తుగా చేసిన పనుల బిల్లులను కోర్టు ఆదేశాల మేరకు వైసిపి ప్రభుత్వం చెల్లించాల్సి రావడం, కరోనా ఇబ్బందుల కారణంగానే రాష్ట్రంలో రోడ్ల సమస్యల పరిష్కారానికి ఇబ్బందులు తలెత్తాయని ఎమ్మెల్యే తెలిపారు. మలి విడత వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా ఆరు నెలల్లో రోడ్ల సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ చంద్రబాబు రాష్ట్రంలో ఒక్క హార్బర్ ను కూడా నిర్మించలేకపోయారని, మత్స్యకారుల అభివృద్ధికి సీఎం జగన్ హాయంలో రూ. 4వేల కోట్లతో తొమ్మిది హార్బర్లు నిర్మితమవుతున్నాయని తెలియచేశారు. కుల, మత, పార్టీలు చూడకుండా పేద వర్గాల అభ్యున్నతికి 2లక్షల 57వేల కోట్లు నిధులు నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేసిన ఏకైక సీఎం జగన్ అని ఎమ్మెల్యే నాని కొనియాడారు. 175 నియోజకవర్గాల్లో అభ్యర్థులను పెట్టి సీఎం జగన్ సిద్ధం అని దూసుకెళ్తుంటే, 175 స్థానాల్లో అభ్యర్థులను నిలపలేని ప్రతిపక్షాలు సిద్ధమే అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలన్నీ కట్టకట్టుకు వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా మద్దతుతో వైసీపీ విజయం తధ్యమని ఎమ్మెల్యే కొడాలి నాని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్పీటిసి గోళ్ళ రామకృష్ణ, ఎండిఓ జ్యోతి, ఎంపీటీసీ అంగడాల రామాంజనేయులు, సర్పంచ్లు పోటూరి వెంకటేశ్వరమ్మ, గొర్ల రాజేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏలేటి ఆంజనేయులు, వైసిపి నాయకులు పొట్లూరి శ్రీమన్నారాయణ, ఘంటా సురేష్, దండమూడి ప్రభాకర్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కారే పానకాలు, కారె జోసఫ్, డాక్టర్ ఆర్కే, పాలేటి చంటి, వైస్ ఎంపీపీ బట్టు నాగమణి, వడ్లాని సుధాకర్, రేమల్లి నిలాకాంత్, కోంకితల ఆంజనేయ ప్రసాద్, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,, అభిమానులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.